ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



కర్నూలు జిల్లా వార్తలు 5

శుక్రవారం 7 ఫిబ్రవరి 2025

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలుచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపర్ పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

కర్నూలు, డోన్, ఆత్మకూరు, కల్లూరు	- 99854 09260
కర్నూలు, కోడుమూరు, నందికొట్కూరు	- 9985411379
ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు	- 9985171793
నంద్యాల, పాణ్యం, ఆళ్లగడ్డ, బనగానపల్లె	- 9985411377

బాలోత్సవం



ఆటలు.. పాటలు, చిత్రలేఖనం పోటీలు, సంప్రదాయ నృత్య ప్రదర్శన.. ఇలా 22 రకాల అకాడమిక్ పోటీల్లో విద్యార్థులు జోరా అనిపించారు. నగరంలోని ఇండస్ పాఠశాలలో రెండు రోజుల పాటు జరిగే పిల్లల పండుగ బాలోత్సవం కార్యక్రమాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి.

వివరాలు 6లో..



డీసీసీలో కలకలం

- కళా వెంకటరావు భవన్ పేరిట ప్రైవేట్ సొసైటీ రిజిస్ట్రేషన్
- ఏపీసీసీ అనుమతి లేకుండా వ్యవహారం
- కబ్జా కుట్రలో భాగమే సొసైటీ రిజిస్ట్రేషన్
- నంద్యాల డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహ యాదవ్
- ఈకేవైసీ కోసమే సొసైటీ : కర్నూలు డీసీసీ అధ్యక్షుడు మురళీకృష్ణ
- కర్నూలు డీసీసీ ఆస్తుల విలువ రూ.16 కోట్ల పైమాటే
- పోలీసులకు ఫిర్యాదు చేసిన నేతలు
- విచారణకు ఆదేశించిన ఏపీ సీసీ అధ్యక్షురాలు షర్మిల

కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ (కళా వెంకటరావ్ భవన్)కు 66 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ భవనం కేంద్రంగా పని చేసిన నాయకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముగ్గురు ముఖ్యమంత్రులు అయ్యారు. కేంద్ర మంత్రులుగా పని చేశారు. అంతటి చరిత్ర కలిగిన కార్యాలయం కబ్జా వివాదంలో చిక్కుకోవడం చర్చనీయాంశంగా మారింది. నగరం నడిబొడ్డున చరిత్రాత్మక కొండారెడ్డి బురుజుకు అతిసమీపంలో దాదాపు 0.33 ఎకరాల్లో (33 సెంట్లు) 'కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ' కార్యాలయం నిర్మాణం కోసం 1959 జూలై 16న అప్పటి ఏపీ ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి పునాదిరాయి వేశారు. నాటి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష్యుడు మద్దూరు సుబ్బారెడ్డి, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పోలాది రామయ్యలు ఎంతో కృషి చేశారు. ఈ భవనం నిర్మాణం కోసం మూడేళ్లు శ్రమించారు. 1962 ఫిబ్రవరి 6న నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ప్రారంభించారు. ఇద్దరు ముఖ్యమంత్రుల కృషి ఉంది. ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రులుగా పని చేసిన నీలం సంజీవరెడ్డి, దామోదరం సంజీవయ్య, కోట్ల విజయభాస్కరరెడ్డిలు ఈ కార్యాలయం కేంద్రంగా రాజకీయంగా చక్రం తిప్పారు. 1950 నుంచి నేటి వరకు 17 మంది జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా పని చేశారు.

కర్నూలు/కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం కబ్జాకు కుట్ర చేశారా..? అధిష్టానం అనుమతులు లేకుండా కళా వెంకట్రావు భవన్ పేరిట ప్రైవేటు సొసైటీ రిజిస్ట్రేషన్ చేయడం వెనుక ఆంతర్యం ఏమిటీ..? జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మురళీకృష్ణ ఒక్కడే ఈ నిర్ణయం తీసుకున్నారా..? దీని వెనుక రాష్ట్ర నేతలు ఎవరైనా ఉన్నారా..? ఆ పార్టీలో ప్రధానంగా చర్చ జరుగుతోంది. 66 ఏళ్ల చరిత్ర కలిగిన కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం (కళా వెంకట్రావ్ భవన్) స్థలం విలువ రూ.16 కోట్లు పైమాటే. ఇప్పటి వరకు డీసీసీ పేరిట కార్యకలాపాలు సాగించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో చక్రం తిప్పిన నేతలు డీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తించారు. ఏ ఒక్కరు కూడా ప్రైవేటు సొసైటీ పేరిట మార్చేందుకు ప్రయత్నాలు చేయలేదు. ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ అధ్యక్షుడిగా ఏడుగురితో ప్రైవేటు సొసైటీ రిజిస్ట్రేషన్ చేయించడం ఆ పార్టీలో కలకలానికి కారణమైంది. దీనిపై విచారణ చేసిన నివేదిక ఇవ్వాలంటూ ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశించారు. దీంతో ఆ పార్టీ నేతలు గురువారం కర్నూలు టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

కబ్జా చేసేందుకు ఎత్తుగడ

టూటౌన్ పోలీసులకు నేతల ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న ఆ పార్టీ నాయకులు

కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆస్తుల ను డీసీసీ పి.మురళీకృష్ణ కబ్జా చేసేందుకు ఎత్తుగడ వేశాడని ఏఐసీసీ సభ్యులు, నంద్యాల డీసీసీ అధ్యక్షుడు జె.లక్ష్మీ నరసింహయాదవ్ ధ్వజమెత్తారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ డీసీసీ కె.బాబురావు, నగర అధ్యక్షుడు జిలానీ బాషా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి.బ్రతుకన్న, సీనియర్ నాయకులతో కలిసి అత్యవసర సమావేశం నిర్వహించారు. అనంతరం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళా వెంకట్రావ్ భవన్ పేరుతో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఓ సొసైటీని ఏర్పాటు చేసి ఆస్తులకు తానే యాజమానిగా సృష్టించుకునేందుకు కుట్రలు పన్నారని ఆరోపించారు. ఆ సొసైటీలో కూడా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పని చేసే గుమాస్తాలు, స్వీపర్లను సభ్యులుగా చేర్చడం ఎంత వరకు సమంజస మని ప్రశ్నించారు. రాష్ట్ర, జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలుకు తెలియకుండా, కనీసం ఒక సమావేశం కూడా ఏర్పాటు చేయకుండా సొంత నిర్ణయా లు తీసుకోవడంతో కుట్ర కోణం వెలుగులోకి వచ్చిందని తెలిపారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలకు సంబంధించిన ఆదాయ వనరులను రాష్ట్ర పీసీసీ ఖాతాలో జమ చేయాలని ఆదేశించారన్నారు. గత 70 సంవత్సరాలుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి సంబంధించి ఆదాయాలను కాంగ్రెస్ పార్టీ అవసరాలకు మాత్రమే ఉపయోగించే వారని, జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి 15 వాణిజ్య సముదాయాలు ఉండగా వాటి ద్వారా నెల వారి రూ.1.87 లక్షల ఆదాయం సమకూరుతోందన్నారు. వాటిని కూడా సొంత అవసరాలకు వాడుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రెండు రోజులుగా పీసీసీ ఆదేశాల మేరకు పి.మురళీకృష్ణ చేసిన అక్రమాలపై విచారణ జరిపిన అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. అక్రమ సొసైటీని రద్దు చేయాలని రిజిస్ట్రేషన్ శాఖ డిఐజీకి కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. ఇదే విషయంపై డీసీసీ మురళీకృష్ణను సమావేశానికి ఆహ్వానించగా ఆయన వచ్చేందుకు నిరాకరించాడన్నారు. మాజీ డీసీసీ కె.బాబు రావు మాట్లాడుతూ డీసీసీ పదవిలో కూర్చున పి.మురళీకృష్ణ దళితుల పరువు తీశాడని మండి పడ్డారు. జిల్లా కేంద్రలో ఉన్న తమ కళ్లు గప్పి అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు జిలానీ బాషా, నాయకులు అనంతరత్నం, ముర్షిద్‌పీర్ ఖాద్రీ, రియాజ్, రజాక్ వలి, పఠాన్ ఖాన్, విశ్వేశ్వర రెడ్డి, చెన్నయ్య, సదానందం, వెంకటరెడ్డి, లాజరస్ తదితరులు పాల్గొన్నారు.

మిగతా 7వ పేజీలో

న్యూస్ బాక్స్

రెండో రోజూ ఇంటర్ ప్రాక్టికల్స్

కర్నూలు ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు గురువారం రెండోరోజు ప్రశాంతంగా కొనసాగాయి. ఉదయం జరిగిన ప్రాక్టికల్స్ పరీక్షలకు 14 14 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం విద్యార్థులు 974 మంది నమోదు చేసుకున్నారు. ఇందులో 914 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 60 మంది గైర్హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం జరిగిన ప్రాక్టికల్స్ పరీక్షలకు 13 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం విద్యార్థులు 733 మంది నమోదు చేసుకున్నారు. ఇందులో 698 మంది పరీక్షకు హాజరు కాగా, 35 మంది గైర్హాజరయ్యారు. ప్రాక్టికల్స్ పరీక్ష కేంద్రాలను ఆర్ఐవో కన్వీనర్ గురువయ్య శెట్టి, డీవీఈవో పరమేశ్వరరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ జి.లాలెప్ప, డీఈసీ సభ్యులు నాగభూషణం రెడ్డి, పద్మావతి, స్క్వాడ్ బృందాలు పర్యవేక్షించాయి.

వన్ స్టాప్ కేంద్రం తనిఖీ



హాజరును పరిశీలిస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆవరణలో ఉన్న దిశా వన్ స్టాప్ సెంటర్, మహిళా ప్రాంగణంలోని శక్తి సదన్ కేంద్రాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి గురువారం తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. లీగల్ సర్వీసెస్ యాక్టు 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందడానికి పొందుటకు అర్హులని అక్కడున్న వారికి అవగాహన కల్పించారు. ఐసీడీపీవో అధికారి జ్యోత్స్న అధికారులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు: డీఎంహెచ్‌వో

కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో డా.పి.శాంతికళ హెచ్చరించారు. నగరంలో అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాల అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్న కొత్తబస్టాండు సమీపంలో ఉన్న ఆద్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, నంద్యాల చెక్‌పోస్టు సమీపంలో ఉన్న కేకే పాలి క్లీనిక్ స్కానింగ్ కేంద్రాలను డీఎంహెచ్‌వో తనిఖీ చేశారు. స్కానింగ్ కేంద్రంలో ఉన్న రికార్డులు, రిపోర్టులను పరిశీలించారు. కొత్తగా స్కానింగ్ కోసం దరఖాస్తు చేసుకునేవారు నిబంధనలు పాటించాలన్నారు. డీఎంహెచ్‌వో వెంట జిల్లా మాస్ మీడియా అధికారి శ్రీనివాసుల శెట్టి, లీగల్ కన్సల్టెంట్ సుమలత పాల్గొన్నారు.

ఏసీబీ కేసులో సువర్ణ కుమారి ఆస్తులు అటాచ్

నంద్యాల, ఫిబ్రవరి6 (ఆంధ్రజ్యోతి): గతంలో నంద్యాల రవాణాశాఖ కార్యాలయంలో ఏవో (అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్)గా పనిచేసిన కుంపటి సువర్ణ కుమారి ఆస్తులను అటాచ్ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆదాయానికి మించిన ఆస్తులు అభియోగాల నేపథ్యంలో ఏసీబీ అధికారులు 2023 డిసెంబరులో కర్నూలులోని ఆమె ఇంటితో పాటు బంధువుల ఇళ్లలో ఏకకాలంలో దాడులు చేశారు. ఈ దాడుల్లో రూ.1,10,18,663 మేర ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. విచారణ అనంతరం ఉన్నతాధికారులు ఆమెను సస్పెండ్ చేశారు. తాజాగా గురువారం ఈ కేసులో భాగంగా ఆమె ఆస్తులను అటాచ్ చేయడంతో పాటు ఏసీబీ కోర్టులో ఫైల్ చేయాలని అవినీతి నిరోధక శాఖను (ఏసీబీ) ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

నల్లమలలో గూడ్స్ వాహనాలపై ఆంక్షలు

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు 164

పేదల ఇళ్ల స్థలాల పేరుతో భారీ కుంభకోణం 7

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి

హెల్మెట్ తప్పనిసరి

కర్నూలు క్రైం, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) :వాహనదారులుందరూ హెల్మెట్ ధరించాలని కలెక్టర్ పి. రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం హెల్మెట్ ధరించడంపై జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. కొండారెడ్డి బురుజు వద్ద ఏర్పాటు చేసిన ఈ ర్యాలీని కలెక్టర్ పి. రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్ జెండా ఊపి ప్రారంభించి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ప్రారంభమై కంట్రోల్ రూమ్స్, కిడ్స్ వరల్డ్, రాజ్‌విహార్, కలెక్టరేట్ మీదుగా సీ. క్యాంపు సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ రహదారుల్లో క్షేమంగా వెళ్తున్న అవతలి వ్యక్తులు ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి బైకులు నడిపి ఇతరులను రోడ్డు ప్రమాదాలకు గురి చేస్తున్నారన్నారు. ఈ ప్రమాదంలో హెల్మెట్ ధరించకపోవడం వలనే తలకు ఎక్కువగా గాయాలై రోడ్డు ప్రమాదాలలో చనిపోతున్నారన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. నేషనల్ హైవే అథారిటీ, ఆర్‌అండ్‌బీ శాఖలతో అవసరమైన చోట్ల సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ జనవరి 16 నుంచి ఈ నెల 15వ తేదీ వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ర్యాలీలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ శాంతకుమారి, సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఆర్డీవో సందీప్ కుమార్, అడిషనల్ కమాండెంట్ నాగేంద్రరావు, అడిషనల్ ఎస్పీలు హుశేన్‌పీరా, కృష్ణమోహన్, డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఆర్టీవో అధికారులు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్, ట్రాఫిక్ పోలీసులు, సివిల్, ఏఆర్, ఏపీఎస్పీ, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, ఆయా షోరూమ్‌ల సిబ్బంది, డ్రైవింగ్ స్కూళ్ల సిబ్బంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ పి. రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్



పత్తి ధర పతనం

క్వింటం గరిష్ఠంగా రూ.7,348



విక్రయానికి వచ్చిన పత్తి దిగుబడులు

ఆదోని అగ్రికల్చర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): పత్తి ధరలు రోజురోజుకూ దిగజారుతున్నాయి. గురువారం పత్తి ధర క్వింటం గరిష్ఠంగా రూ.7,348 పలికింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే క్వింటంపై రూ.300 పైగా తక్కువగా పలుకుతోంది. మార్కెట్ ధరలు పతనం కావడంతో పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి చివరి కోత కావడంతో సీసీఐకి విక్రయించుకుందామంటే నాణ్యత లేదని తిరస్కరిస్తున్నారని వాపోతున్నారు. ఇక చేసేదేమీ లేక ఇళ్లలోనే నిల్వ ఉంచుకుంటున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దూది ఎగుమతులు మందగించడం వల్లే పత్తి ధరలు తగ్గడానికి కారణమని వ్యాపారులు చెబుతున్నారు. 1,047 క్వింటాళ్ల పత్తి విక్రయానికి రాగా వాటి కనిష్ఠ ధర రూ.4,920, గరిష్ఠ ధర రూ.7,348, సగటున రూ.7,117 పలికింది.

'స్వయం ఉపాధి' యూనిట్లపై అవగాహన కల్పించండి : కలెక్టర్

కర్నూలు కలెక్టరేట్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): అర్హులైన బీసీ లబ్ధిదారులకు స్వయం ఉపాధి పథకాల యూనిట్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం స్వయం ఉపాధి పథకాల యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి రుణాలకు దరఖాస్తులు, మంజూరుపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బీసీ కులాలకు 1,673 యూనిట్లు, ఆర్థికంగా వెనుకబడిన కులాలకు 170 యూనిట్లు కాపు, బలిజ, ఒంటరి తెలగ కులాలకు 189 యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఆస్పరి, గోనెగండ్ల, హొళగుంద, కోసిగి, కౌతాళం, కృష్ణగిరి, మంత్రాలయం, నందవరం, పెద్దకడుబూరు, తుగ్గలి మండలాల నుంచి దరఖాస్తులు తక్కువగా వచ్చాయని తెలిపారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన ఈ నెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఫిబ్రవరి 12 నుంచి 14 వరకు జాయింట్ లెవెల్ ఫీల్డ్ వెరిఫికేషన్, ఫిబ్రవరి 15 నుంచి 16 వరకు తిరస్కరణ, ఫిబ్రవరి 17 నుంచి 20 వరకు ఓబీఎంఎంఎస్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా డేటాను సమర్పించాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో కర్నూలు కర్పొరేషన్ కమిషనర్ రవీంద్రబాబు, బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.



చెత్త సంపద కేంద్రంలో పచ్చదనం

- లద్దగిరి పంచాయతీ, పారిశుధ్య సిబ్బంది విశేష కృషి
- పార్కును తలపించే ఆహ్లాదకర వాతావరణం
- ఉన్నతాధికారుల ప్రశంసలు

ఆహ్లాదానికి ఆనవాలు ఆ చెత్త సంపద కేంద్రం. కొబ్బరి చెట్లు, పండ్లు, పూల మొక్కలు అందరినీ స్వాగతం పలుకుతాయి. ఇక్కడికిపోతే పార్కులో ఉన్న అనుభూతి కలుగుతుంది. లద్దగిరి ఎస్‌డబ్ల్యూపీసీ నిండా పచ్చదనం పరచుకుంది. పంచాయతీ, పారిశుధ్య సిబ్బంది ఇందులో పాలుపంచుకుంటున్నారు. అప్పట్లో టీడీపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నిధులతో ఆహ్లాదం, పరిశుభ్రత, ఆదాయం లక్ష్యంగా చెత్తసంపద కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. గ్రామంలో తరలించి తెచ్చే తడి, పొడి చెత్త, వేరుచేసి వర్మీకంపోస్టు తయారీ, ప్లాస్టిక్ వస్తువుల విక్రయించి ఆదాయం సమకూర్చుకోవడం ప్రధాన లక్ష్యం. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా లద్దగిరి పంచాయతీ ఆదాయం పొందుతోంది. అంతేగాకుండా చెత్తతో సంపద కేంద్రంలో మొక్కలు పెంచడంతో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది.

కోడుమూరు రూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): లద్దగిరి చెత్త సంపద కేంద్రంలో ఎత్తుగా పెరిగిన కొబ్బరి, జామ, సపోటా, సీతాఫలం, దానిమ్మ, మామిడి, మందారం, పాలసముద్రం మొక్కలు నాటారు. పచ్చదనం నిర్వహణకు పంచాయతీ, పారిశుధ్య సిబ్బంది విశేష కృషి చేస్తున్నారు. చెత్తతో సంపద కేంద్రంలో మొక్కల పెంపకం 2020లో ప్రారంభమైంది. ఆ ఏడాది ప్రత్యేకాధికారుల పాలన ఉండగా పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాణ్యం నర్సరీ నుంచి మొక్కలు తెప్పించి రిపబ్లిక్ డే రోజున అధికారులతో నాటించారు. ఈ నాలుగేళ్లలో మొక్కలన్నీ ఏపుగా పెరిగాయి. అప్పట్లో కలెక్టర్ కోటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్ చెత్తసంపద కేంద్రం తనిఖీ చేసి సిబ్బంది కృషిని ప్రశంసించారు.


పార్కును తలపిస్తున్న చెత్తతో సంపద తయారీ కేంద్రం

లోకల్ ట్రైనింగ్ సెంటర్‌కు ఎంపిక

నిత్యం పారిశుధ్య పనులు చేపట్టి పరిశుభ్రతకు పాటుపడడం, వర్మీకంపోస్టు ఎరువు తయారీ ద్వారా ఆదాయం సమకూర్చుకోవడం, మొక్కలను పెంచి కేంద్రంలో పచ్చదనం నింపడంతో ఉన్నతాధికారులు 2023 ఫిబ్రవరిలో లద్దగిరి ఎస్‌డబ్ల్యూపీసీని లోకల్ ట్రైనింగ్ సెంటర్ కింద ఎంపిక చేశారు. అదే సమయంలో ఎంపిక చేసిన మరో రెండు పత్తికొండ, మురవణి ఎల్‌టీసీ సిబ్బందికి లద్దగిరిలో శిక్షణ అందించడం విశేషం. అలాగే ఆ ఏడాది మార్చిలో కర్నూలు, వెల్దుర్తి, గూడూరు, సీ బెళగల్, ఓర్వకల్ మండలాలకు చెందిన ఎంపీడీవోలు, ఈవోఆర్డీ, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వ్యవసాయ, హార్టికల్చర్, వెటర్నరీ సిబ్బందికి పారిశుధ్య నిర్వహణపై లద్దగిరి కేంద్రంలో శిక్షణ అందించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాల నిర్వహణకుగాను 2022లో కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ప్రశంసాపత్రం అందుకున్నారు.


కార్మికులతో కలసి పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణ

బాధ్యత పెరిగింది



ప్రభుత్వ లక్ష్యం మేరకు చెత్తసంపద కేంద్రంలో మొక్కల పెంపకానికి పూనుకున్నాం. వెంటనే నర్సరీకి వెళ్లి మొక్కలు తీసుకవచ్చాం. మొక్కలను నాటినప్పటి నుంచి కంటికి రెప్పలా కాపాడుకున్నాం. ఎప్పటికప్పుడు నీరు అందించడం, పేడ, వర్మీకంపోస్టు ఎరువులు వేయడం మూలంగా బాగా పెరిగాయి. జిల్లా అధికారులు వచ్చి ప్రశంసించడం గర్వకారణంగా ఉంది. దీంతో మా బాధ్యత మరింత పెరిగింది.

-భూపన వెంకటేశ్వర్లు, లద్దగిరి పంచాయతీ కార్యదర్శి

బీసీలు ఐక్యమై హక్కులు సాధించుకోవాలి

- ఎంపీ బస్తిపాటి నాగరాజు



జాతీయ బీసీ సదస్సులో ఎంపీ

కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): బీసీలందరూ కలిసికట్టుగా ఉద్యమించి హక్కులను సాధించుకోవాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. ఢిల్లీలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ క్రిష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఓబీసీ జాతీయ సదస్సులో ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేశంలో బీసీ జనాభా గణనీయంగా పెరుగుతోందని, జనాభాకు అనుగుణంగా బీసీలకు చట్ట సభలో 50 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు. బీసీల హక్కుల కోసం ఆర్ క్రిష్ణయ్య అలుపెరగని పోరాటం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు రాష్ట్రాలకు చెందిన ఎంపీలు, ప్రజాప్రతినిధులు, బీసీ సంఘనాయకులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకల్లో ఎన్‌ఎస్‌ఎస్


విద్యార్థిని అభినందిస్తున్న వీసీ, రిజిస్ట్రార్

కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొని రాయలసీమ యూనివర్సిటీతో పాటు జిల్లా ఖ్యాతిని ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ ఎస్ హర్షవర్ధన్ నిలిపారని ఇన్‌చార్జి ఉపకులపతి ఎన్‌టీకే నాయక్, రిజిస్ట్రార్ విజయకుమార్ కొనియాడారు. గురువారం ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థిని సన్మానించారు. ప్రాథమిక ఎంపిక దశ నుంచి పరేడ్‌లో పాల్గొనే వివిధ దశల్లో ప్రతిభ చూపడం అభినందనీయమన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్లు వెంకట రత్నం, బి. విజయుడు, నాగచంద్రుడు, శివప్రసాద్‌రెడ్డి, జోసఫ్, డిగ్రీ కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ కే. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్లస్టర్ వర్సిటీ ఖ్యాతిని పెంచాలి: ఉపకులపతి


విద్యార్థినిని అభినందిస్తున్న వీసీ

కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు వివిధ రంగాల్లో ప్రతిభను చాటి క్లస్టర్ యూనివర్సిటీ ఖ్యాతిని పెంచాలని ఉపకులపతి ప్రొఫెసర్ డీవీఆర్ సాయిగోపాల్ అన్నారు. గురువారం తన చాంబర్లో రిపబ్లిక్ డే పరేడ్‌లో ప్రతిభ చాటిన బీఏ 3వ సంవత్సరం విద్యార్థి ఎన్‌సీసీ క్యాడెట్ డి విష్ణువర్ధన్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్శిటీ దక్షిణ భారత దేశంలోనే మొదటిదని అన్నారు. ఎన్‌సీసీ క్యాడెట్లకు వర్శిటీలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, చదవుతో పాటు ఇలాంటి కార్యక్రమాల్లో ప్రతిభ చాటినప్పడే మరిన్ని అవకాశాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కే. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డీన్ సత్యనారాయణ, డీన్ నాగన్న, పరీక్షల విభాగం కంట్రోలర్ బాలసుబ్రమణ్యం, ఎన్సీసీ క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

కర్నూలు ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్ని యజమాన్య ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థునులకు రాణి లక్ష్మీబాయి ఆత్మ రక్షణ పథకం కింద శిక్షణ ఇచ్చేందుకు రిజిస్టర్ అయిన సొసైటి, లేదా ట్రస్ట్ సంస్థల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కర్నూలు, జిల్లా సమగ్ర, శిక్ష ఆడిషనల్ డైరెక్టర్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంస్థలకు కనీసం 3 సంవత్సరాలపాటు సర్వీస్ ఉండాలన్నారు. ఆసక్తి గల సంస్థలు వెబ్ సైట్ నుంచి వివరాలను తెలుసుకొని పూర్తి చేసిన దరఖాసుల్తను కర్నూలు జిల్లాలోని సమగ్ర శిక్ష కార్యాలయంలో ఈ నెల 10వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా ఇవ్వాలన్నారు.

ఫైర్‌మన్‌పై విచారణకు ఆదేశం

కర్నూలు క్రైం, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): కర్నూలు ఫైర్ స్టేషన్‌లో పని చేస్తున్న ఫైర్‌మన్ రాజ్‌కుమార్‌పై ఆ శాఖ ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. ఫైర్ స్టేషన్‌కు చెందిన కొంత సిబ్బంది రాజ్‌కుమార్‌పై పలు ఆరోపణలు చేస్తూ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్‌కు ఓ లేఖ పంపారు. అందులో ఏడీఎఫ్ స్థాయి నుంచి డీజీ స్థాయి వరకు అందరినీ అసభ్యపదజాలంతో దూషిస్తుంటారని, మద్యం సేవించి ఆఫీసుకు వస్తుంటారని పేర్కొన్నారు. సిక్ లీవ్ పెట్టి రాజకీయ నాయకులతో పైరవీలు చేస్తుంటారని ఆరోపించారు. దీనిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారికి ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. డీఎఫ్‌వో ఈ ఆరోపణలపై విచారణకు ఆదేశించారు. ఈ విచారణపై డీఎఫ్‌వో అవినాశ్ జయసింహను వివరణకోరగా రాజ్‌కుమార్‌పై వచ్చిన ఆరోపణలు విచారించాలని వచ్చిన ఆదేశాలు వాస్తవమే అన్నారు. విచారణ సిబ్బందితో అనుకూల రిపోర్టులు మలుచుకునేలా ప్రయత్నాలు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన
బాలోత్సవం

- పిల్లల్లోని నైపుణ్యాలను వెలికితీయాలి
- కలెక్టర్ రంజిత్ బాషా



చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

కర్నూలు ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): పిల్లల పండుగ బాలోత్సవం గురువారం కర్నూలు శివారులోని మాంటిస్సోరి ఇండస్ పాఠశాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ రంజిత్ బాషా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పాఠశాలలోని కళ్యాణమ్మ వేదికపై జరిగిన ఈ కార్యక్రమానికి బాలోత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు, రవీంద్ర విద్యాసంస్థల ఫౌండర్ జి.పుల్లయ్య, మాంటిస్సోరి విద్యాసంస్థల డైరెక్టర్ రాజశేఖర్, బాలోత్సవం అధ్యక్షుడు బేసాహేబ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల్లోని నైపుణ్యాలను వెలికితీయాలని సూచించారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఇతర కార్యక్రమాల్లోనూ పాల్గొనేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చూడాలన్నారు. తాను పాఠశాలలో మోనో యాక్షన్‌లో ఇన్స్‌పెక్టర్ రంజిత్ డైలాగులు చెప్పేవాడినని, అందుకే తన పేరు కూడా రంజిత్‌గా మారిందన్నారు. పిల్లలోని వారి నైపుణ్యం చూడడం వల్ల ఒక మంచి పేరు వస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు. డీఈవో శామ్యూల్ పాల్ మాట్లాడుతూ ఇది పిల్లలకు ఒక పండుగ అని, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు మంచి వేదిక అని వివరించారు. విద్యతో పాటు అన్ని కలిసి ఉన్నప్పుడే విద్యార్థి సమగ్రంగా అభివృద్ధి చెందుతారన్నారు. బాలోత్సవ కమిటి రాష్ట్ర నాయకులు రామరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో 30 పట్టణాల్లో బాలోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్కులకే పరిమితం కాకుండా ఇతర రంగాల్లో ప్రావీణ్యం లేకపోవడం వల్ల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. పోటీల ద్వారా పిల్లల్లో మానసిక పెరుగుదల ఉంటుందన్నారు. మొదటి రోజు 22 రకాల సాంస్కృతిక అకడమిక్ పోటీలు నిర్వహించారు. శాస్త్రీయ నృత్యం, సంప్రదాయ నృత్యాలు, వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, గీతాలాపన పోటీలు నిర్వహించారు. 57 పాఠశాలల నుంచి 2వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవ కమిటి సభ్యులు ఎల్లగౌడు, క్లస్టర్ యూనివర్సిటీ డీన్ డాక్టర్ అక్తర్‌భాను, ప్రైవేటు విద్యాసంస్థల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు పీబీవీ సుబ్బయ్య, బాలోత్సవం కన్వీనర్ ధనుంజయ, ప్రధాన కార్యదర్శి జేఎస్ శేషయ్య, ప్రైవేటు విద్యాసంస్థల సంఘం జిల్లా అధ్యక్షుడు వాసుదేవయ్య, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లమలలో గూడ్స్ వాహనాలపై ఆంక్షలు


గూడ్స్ వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న రవాణాశాఖ అధికారులు

ఆత్మకూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని నల్లమల మీదుగా వెళ్లే వాహనాలకు రవాణాశాఖ అధికారులు ఆంక్షలు విధించారు. రోడ్డు ప్రమాదాలను, ట్రాఫిక్ జామ్ సమస్యను దృష్టిలో వుంచుకుని ముందస్తు చర్యలుల్లో భాగంగా మార్చి 5వ తేది అన్ని రకాల గూడ్స్ వాహనాలను నల్లమలలోని కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిలో అనుమతించమని రవాణాశాఖ అధికారులు ప్రకటించారు. దీంతో కర్నూలు నుంచి గుంటూరు, విజయవాడ తదితర ప్రాంతాలకు వెళ్లే గూడ్స్ వాహనాలు ఆత్మకూరు మీదుగా కాకుండా నంద్యాల, గిద్దలూరు మీదుగా వెళ్లాలని సూచించారు. అదే క్రమంలో ఆత్మకూరు, నందికొట్కూరు ప్రాంతాల నుంచి వెళ్లే గూడ్స్ వాహనాల అదే మార్గంలో వెళ్లాలని చెబుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే రూ.25 నుంచి రూ.50వేల వరకు జరిమానా విధిస్తామని, డ్రైవింగ్ లైసెన్స్‌లను రద్దు చేస్తామని, వాహనం సీజ్ చేస్తామని, వాహనం పర్మిట్లను కూడా రద్దు చేస్తామని ఇప్పటికే రవాణా శాఖ అధికారులు హెచ్చరించారు. త్వరలోనే పోలీసుశాఖతో సమన్వయమై చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

గూడ్స్ వాహనదారులు సహకరించాలి



శ్రీశైలంలో జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల దృష్ట్యా క్షేత్రానికి ఇప్పటి నుంచే భక్తుల తాకిడి పెరిగింది. ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకై గుంటూరు, విజయవాడ ఇతర ప్రాంతాలకు వెళ్లే గూడ్స్ వాహనదారులు నల్లమలలోని నంద్యాల, గిద్దలూరు మీదుగా వెళ్లాలని సూచించాం. దీనివల్ల నల్లమలలోని కేజీ రహదారిపై వాహనాల రద్దీ కొంతైనా తగ్గుతుంది. కర్నాటక వాహనదారులకు ఈ విషయంపై అవగాహన కల్పించేందుకు కన్నడ భాషలోనే ప్రత్యేకంగా కరపత్రాలను ముద్రించి ప్రచారం చేస్తున్నాం.

-సత్యనారాయణరెడ్డి, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్, ఆత్మకూరు

డ్రిప్.. సగానికి కోత

కర్నూలు అగ్రికల్చర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లాలో వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొంటున్న డోన్, పత్తికొండ, ఆలూరు, ఎమ్మిగనూరు తదితర నియోజకవర్గాల రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న డ్రిప్ ఇరిగేషన్ పథకం వరం లాంటిది. గత వైసీపీ పాలనలో డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని పూర్తిగా పాతిపెట్టేశారు. దీంతో రైతులు పొలాలను బీడు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మళ్లీ డ్రిప్ ఇరిగేషన్ పథకంపై పూర్తి స్థాయిలో రైతులకు ప్రయోజనం కల్పించే దిశగా నిర్ణయం తీసుకుంది. కర్నూలు, నంద్యాల జిల్లాలో దాదాపు 30వేల హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. కేవలం పది శాతం సబ్సిడీతో ఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుండటంతో ఎక్కువ మంది రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పంటలు సాగు చేసుకునేందుకు ఉత్సాహాన్ని చూపుతున్నారు. అయితే.. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 3 లక్షల యూనిట్ల ఏర్పాటుకు గాను కేవలం లక్ష యూనిట్ల వరకే డ్రిప్ ఇరిగేషన్ పథకానికి నిధులను సమకూరుస్తుండటంతో ఇచ్చిన లక్ష్యంలో సగానికి సగం కుదించాల్సిన పరిస్థితి నెలకొంది. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 30వేల హెక్టార్లకు గాను కేవలం 14వేల హెక్టార్లలోనే డ్రిప్ ఏర్పాటుకు ప్రభుత్వం నిధుల కేటాయిస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం రైతులు కర్నూలు జిల్లాలో 3,800 మంది దాకా డ్రిప్ పరికరాల కోసం తమ వాటా మొత్తాన్ని చెల్లించారనీ ఏపీఎంఐపీ పీడీ ఉమాదేవి తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని, దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ దశలవారిగా డ్రిప్ పరికరాలు అందజేస్తామని తెలిపారు.

నిధులను తగ్గించిన కేంద్ర ప్రభుత్వం



రంగుల చామంతి తోట


తంగడంచ వద్ద మూడు రంగులతో కనువిందు చేస్తున్న చామంతి

జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తంగడంచ గ్రామానికి చెందిన ఆంజనేయులు ఆరు ఎకరాల్లో చామంతి పూలను సాగు చేశారు. ప్రస్తుతం కోత దశకు రావడంతో కిలో రూ. 60 నుంచి రూ. 90 వరకు పలుకుతోందని రైతు తెలిపారు. ప్రస్తుతం పెళ్లిళ్లు, పండుగలు ఉండటంతో ఆ మేరకు ధర పలుకుతోందని, ఇదే ధర ఉంటే రైతు లాభాలు గడిస్తారని పేర్కొన్నారు. తంగడంచ చెక్‌పోస్టు సమీపంలో పారుమంచాల రహదారి పక్కనే చామంతి తోట మూడు కలర్ల పూలతో చూపరులను కనువిందు చేస్తోంది.

మెరిట్ లిస్టు విడుదల

కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): వైద్య ఆరోగ్య శాఖలో భర్తీ చేస్తున్న ఐదు ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు సంబంధించిన మెరిట్ జాబితాను విడుదల చేసినట్లు కర్నూలు డీఎంహెచ్‌వో డా.కె.శాంతికళ ఓ ప్రకటనలో తెలిపారు. కర్నూలు, నంద్యాల వెబ్‌సైట్‌లలో ఈ మెరిట్ జాబితాను ఉంచినట్లు తెలిపారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 8వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు కర్నూలు డీఎంహెచ్‌వో కార్యాలయంలో రాతపూర్వకంగా తెలపాలన్నారు.

నిలకడగా నీటి మట్టం



సున్నిపెంట, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): శ్రీశైలం డ్యాం నీటి మట్టం గురువారం 6 గంటల సమయానికి నిలకడగా ఉంది. డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత్తం 852 అడుగులుగా నమోదైంది. నీటి సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 84 టీఎంసీలుగా ఉంది. కృష్ణా నది పరివాహక ప్రాంతాల నుంచి నీటి ప్రవాహం కొనసాగలేదు. కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాల్లో ఉత్పాదన జరగకపోవడంతో దిగువ పరివాహక ప్రాంతాలకు నీటి విడుదల జరగలేదు.

లోకాయుక్త ద్వారా న్యాయం పొందవచ్చు

కర్నూలు లీగల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుదాఘాతానికి గురై మరణించిన వారి కుటుంబాలు రాష్ట్ర లోకాయుక్తను ఆశ్రయించి నష్టపరిహారం పొందవచ్చని రాష్ట్ర లోకాయుక్త రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. బాధిత కుటుంబాలు అవగాహనలేమితో కొంత మంది దళారులను ఆశ్రయించి నష్టపోతున్నారని, బాధితులకు విద్యుత్ సంస్థలు నష్టపరిహారాన్ని చెల్లించకపోతే రాష్ట్ర లోకాయుక్తకు నేరుగా గానీ, పోస్టు ద్వారా గానీ తమ ఫిర్యాదులను పంపుకోవచ్చని రిజిస్ట్రార్ ఆ ప్రకటనలో తెలిపారు.

బాధితులకు సత్వర న్యాయం అందించిన లోకాయుక్త

కృష్ణా జిల్లా కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామానికి చెందిన వీర్ల మల్లికార్జున స్వామి గత ఏడాది ఆగస్టు 15వ తేదీన తన పొలంలో విద్యుదాఘాతానికి గురై మరణించాడు. అతని భార్యాపిల్లలకు రూ.5 లక్షల నష్టపరిహారాన్ని ఏపీసీపీడీసీఎల్ సంస్థ చెల్లించాలని రాష్ట్ర ఉప లోకాయుక్త పి. రజని ఆదేశం ఇవ్వడంతో బాధితులకు సత్వర న్యాయం జరిగిందని రిజిస్ట్రార్ ఆ ప్రకటనలో తెలిపారు. మరొక కేసులో వైఎస్సార్ కడప జిల్లా ఉగుటూరు గ్రామ రైతులు కే. నాంచారమ్మ, లక్ష్మీ నారాయణ తాము కొనుగోలు చేసిన భూమిని తమ పేరిట మ్యుటేషన్ చేయాలని వీరప్పనాయునిపల్లె తాహసీల్దార్‌కు గతంలో అభ్యర్థించారు. అయితే అందుకు రెవెన్యూ అధికారులు స్పందించకపోవడంతో వారు రాష్ట్ర లోకాయుక్తను ఆశ్రయించారు. ఉప లోకాయుక్త పి. రజని ఆదేశాలతో రైతుల పేరిట మ్యుటేషన్ జరిగిందని రిజిస్ట్రార్ ఆ ప్రకటనలో తెలిపారు.

డీసీసీలో కలకలం

- ఈకేవైసీ కోసమే సొసైటీ ఏర్పాటు
- షర్మిలకు ఏం సంబంధం: డీసీసీ అధ్యక్షుడు మురళీకృష్ణ



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు మురళీ కృష్ణ

(5వ పేజీ తరువాయి)

ఈకేవైసీ కోసం కళావెంకట్రావ్ భవన్ పేరుతో చేసుకున్న రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసుకున్నామని డీసీసీ అధ్యక్షుడు మురళీకృష్ణ అన్నారు. గురువారం సాయంత్రం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పరువు తీసే విధంగా నంద్యాల డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీ నరసింహయాదవ్, నగర అధ్యక్షుడు జిలానీ బాషాల వ్యవహారం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దశ..దిశ ఉన్న కాంగ్రెస్ పార్టీ పరువు బజారున పడకుండా ఏదైనా ఉంటే సర్దు బాటు చేసుకుందామని వారికి సూచించానని తెలిపారు. సరే కేసు పెట్టారు... చట్టం తన పని తాను చేసుకుపోతుంది. చివరకు మీరే అవమాన పడాల్సి వస్తుందన్నారు. 2008 నుంచి యూత్ కాంగ్రెస్ పార్టీలో పని చేశా.. పార్టీ అంటే ఎంతో గౌరవం ఉందన్నారు. తనకు కాంగ్రెస్ పార్టీ ఆస్తులు అవసరం లేదని తెలిపారు. 'ఈ విషయంలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిలమ్మను ఎందుకు లాగుతున్నారు. ఆమెకు ఏం సంబంధం' అని ప్రశ్నించారు. గత ఏడాది సెప్టెంబరు 14న కమిటీ చేసిన సిఫారసు ఆధారంగానే సొసైటీని రిజిస్ట్రేషన్ చేశామని తెలిపారు. అనంతరం ఎస్సీ సెల్ అధ్యక్షులు బజారన్న మాట్లాడుతూ నంద్యాల డీసీసీ, కర్నూలు నగర అధ్యక్షులు జిలానీ బాషాలు ఇద్దరు కించ పరిచే విధంగా తన పేరు ప్రస్తావించారని, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి, పరువు నష్టం దావా వేస్తానని తెలిపారు.

విచారణకు పీసీసీ ఆదేశం

కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంఘటనకు సంబంధించి పూర్తి స్థాయి విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, మాజీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజుకు పీసీసీ షర్మిల రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయ భవన సముదాయాలకు సంబంధించి పార్టీ నియమాలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై నిక్కచ్చిగా నివేదిక ఇవ్వాలని కోరారు. డీసీసీ అధ్యక్షుడు మురళీకృష్ణ సొంత ఆస్తులుగా రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు తప్పుడు డాక్యుమెంట్లను సృష్టించి పార్టీకి సంబంధం లేని వ్యక్తుల పేర్లను చేర్చి అక్రమాలకు పాల్పడినట్లు ఇటీవల ఏపీసీసీకి ఫిర్యాదులు వెళ్లాయి. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని గిడుగు రుద్రరాజుకు బాధ్యతలు అప్పగించారు. వాస్తవాలు, పార్టీ ఆస్తుల వివరాలతో కూడిన నివేదికను కాంగ్రెస్ పార్టీ ఆస్తుల పరిరక్షణ కమిటీకి సమర్పించాలని కోరినట్లు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు.

ఇళ్ల స్థలాల పేరుతో భారీ కుంభకోణం

- గత ప్రభుత్వంలో వైసీపీ నాయకుల ఇన్‌సైడ్ ట్రేడింగ్
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి



విలేకరులతో మాట్లాడుతున్న ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి

కర్నూలు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): 'పేదలకు ఇళ్ల స్థలాల భూ సేకరణ పేరిట వైసీపీ హయాంలో భారీ కుంభకోణం చోటుచేసుకుంది. వైసీపీ నాయకులు ఇన్‌సైడ్ ట్రేడింగ్‌కు పాల్పడ్డారు. భూసేకరణకు ముందే రైతులతో తక్కువ ధరలకు అగ్రిమెంట్ చేసుకుని.. తర్వాత అమాంతంగా ధరలు పెంచేసి ప్రభుత్వం కొనుగోలు చేసేలా కుట్రలు చేశారు...' అని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఆరోపించారు. వైసీపీ హయాంలో జరిగిన భూ కుంభకోణంపై విచారణ చేయాలంటూ గురువారం కలెక్టర్ పి.రంజిత్‌బాషాను కలసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసీపీ హయంలో జగనన్న కాలనీలు, పేదలకు ఇళ్ల స్థలాలు పేరిట సాగించిన భూ సేకరణలో రాష్ట్రంలో రూ.వందల కోట్లు ప్రజాధనం దోపిడీ చేశారని ఆరోపించారు. ఆదోని పట్టణ శివారులో డాణాపురం వద్ద జగనన్న కాలనీ నిర్మాణం కోసం 65 మంది రైతుల నుంచి 178 ఎకరాలు సేకరించారని తెలిపారు. 2020 మార్చి 6న జారీ చేసిన 29/2020, 30/2020 భూ సేకరణ నోటీసుల ద్వారా రూ.24.03 కోట్లు ఖర్చు చేశారని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో నాటి ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి, ఆయన తనయుడు వై.మనోజ్ రెడ్డి, అనుచరులు ఎర్రిస్వామి, చంద్రకాంత్‌రెడ్డి, కామాక్షి తిమప్ప, బి.నరసింహులు, జి.సందీప్‌రెడ్డి, కామవరం మహేందర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులతో పాటు అప్పటి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) టి.జయరామిరెడ్డిల ద్వారా రైతులతో బలవంతంగా ముందస్తు ఒప్పందాలు చేసుకునేలా ఒత్తిడి చేశారని ఆరోపించారు.

ఎకరాకు రూ.5 లక్షలు మాత్రమే నష్ట పరిహారం ఇవ్వబోతున్నట్లు రైతులను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. ఎకరానికి రూ.13 లక్షల నుంచి రూ.23 లక్షల వరకు ప్రభుత్వం ధర నిర్ణయించిన రైతులకు తెలియకుండా చేశారని, ఆ తరువాత అదే భూమిని ఎక్కువ ధరకు సేకరించడం ద్వారా రైతులను తీవ్రంగా మోసం చేశారని ఆరోపించారు.

బెదిరించి వసూలు..

ప్రభుత్వం రైతులకు భూ నష్టపరిహారం చెల్లించిన వెంటనే అప్పటి ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఆయన అనుచరులు రైతులను బెదిరించి ఎకరాకు రూ.7-8 లక్షలు అక్రమంగా వసులు చేశారని ఎమ్మెల్యే పార్థసారధి ఆరోపించారు. ప్రశ్నించిన రైతులపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా దాడులకు కూడా పాల్పడ్డారన్నారు. ప్రభుత్వం రైతులకు చెల్లించిన రూ.24.03 కోట్లలో రూ.8.90 కోట్లు మాత్రమే రైతులకు చేరిందని, మిగిలిన రూ.15.13 కోట్లు అక్రమ మార్గాల్లో మళ్లించారని, భూసేకరణలో జరిగిన భారీ కుంభకోణం అన్నారు. సమగ్ర విచారణ చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

- 8 మందికి గాయాలు
- రాంగ్ రూట్‌లో వస్తున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి డివైడర్‌ను ఢీకొట్టిన కారు



డివైడర్‌ను ఢీకొన్న కారు

ఓర్వకల్లు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారి-40పై గురువారం సాయంత్రం ఓర్వకల్లు గ్రామ సమీపాన గల పవర్ గ్రిడ్ ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా.. మరో 8 మందికి గాయాలయ్యాయి. కర్ణాటక రాష్ట్రం రాయచూరు చెందిన 12 మంది కుటుంబ సభ్యులు తిరుపతిలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని స్వగ్రామానికి వెళ్తుండగా.. ఓర్వకల్లు పవర్‌గ్రిడ్ వద్ద రాంగ్ రూట్‌లో వస్తున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి కారు డీవైడర్‌ను ఢీకొట్టింది. కారులో ఉన్న జానకి (60) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా.. చిన్నారి నిహారిక (4) ఓర్వకల్లు పీహెచ్‌సీలో చికిత్స పొందుతూ మృతి చెందింది. తండాకు చెందిన శ్రీనివాస్ నాయక్ తన వాహనంలో బాలికను సీహెచ్‌సీ తీసుకెళ్లగా అప్పటికే చిన్నారి మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. ప్రమాదం జరగ్గానే కర్నూలు రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు ఎస్ఐ సునీల్ కుమార్ సందర్శించి క్షతగాత్రులను కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కారులో 12 మంది ఉండగా.. అందులో ఇద్దరు మృతి చెందారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో నలుగురు, ఓర్వకల్లు సీహెచ్‌సీలో నలుగురు చికిత్స పొందుతున్నారు. ప్రమాదంలో ఇద్దరు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సునీల్‌కుమార్ తెలిపారు.

ప్రాణం తీసిన ఈత సరదా

- సుంకేసుల డ్యాంలో యువకుడి మృతి

గూడూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సుంకేసుల డ్యాంలో ఈతకు వెళ్లిన యువకుడు షేక్ రఫీ (17) మృత్యువాత పడినట్లు గూడూరు ఎస్ఐ తిమ్మయ్య తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలివీ.. తెలంగాణ రాష్ట్రం జోగుళాంబ గద్వాల జిల్లా రాజోలి గ్రామానికి చెందిన షేక్ రఫీ తోటి స్నేహితులు రెహిమాన్, షేక్ గనితో కలిసి సుంకేసుల డ్యాం వద్ద ఈతకు వెళ్లారు. సుంకేసుల డ్యాం కింద ఉన్న మొర్రెన్న గుంత దగ్గర ముగ్గురు యువకులు ఈత కొడు తుండగా షేక్ రఫీ నీటిలో మునిగిపోయాడు. గమనించిన తోటి స్నేహితులు రెహమాన్, గని ఒడ్డుకు వచ్చి చేపలు పడుతున్న వారికి విషయాన్ని చెప్పారు. దీంతో చేపలు పట్టే వారు గజ ఈతగాళ్ల నీటిలో దిగి గాలింపు చేపట్టి షేక్ రఫీ మృతదేహాన్ని బయటకు తీశారు. ఎస్ఐ తిమ్మయ్య, సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిమ్మయ్య తెలిపారు.

వాహనం ఢీకొని మహిళ..

మిడుతూరు, ఫిబ్రవరి 6(ఆంధ్ర జ్యోతి): మండలంలోని వీపన గండ్ల గ్రామానికి చెందిన ఉమామహేశ్వరి(45) గుర్తు తెలియని వాహనం ఢీ కొని గురువారం మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలివీ.. ఉమామహేశ్వరి ఇంటి వద్ద నుంచి వీపనగండ్ల గ్రామ సమీపంలోని పొలానికి రహదారి వెంబడి నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో అక్కడికి అక్కడే మృతి చెందారు. మహిళ కుమారుడు మనోజ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ సుబ్బయ్య తెలిపారు.

యువకుడి హత్య

నందికొట్కూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): నందికొట్కూరుకు చెందిన యువకుడు తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లా కొత్తకోట మండలం చిన్న చింతకుంట గ్రామంలో హత్యకు గురయ్యాడు. నందికొట్కూరుకు చెందిన అలీఖాన్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అయితే గురువారం చింతకుంటలో హత్యకు గురయ్యాడు. అయితే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పెబ్బేరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది.

గుండెపోటుతో తండ్రీ కొడుకుల మృతి

- కుమారుడి మృతిని జీర్ణించుకోలేక తండ్రికి గుండెపోటు



రబ్బాని (ఫైల్)



తండ్రి జహంగీర్(ఫైల్)

చాగలమర్రి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): చాగలమర్రిలో 24 గంటల్లోనే కుమారుడు, తండ్రి మృతి చెందిన విషాద ఘటన గురువారం చోటు చేసుకుంది. కుమారుడు రబ్బాని (32) గుండెపోటుతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. కుమారుడు మృతిని జీర్ణించుకోలేక తండ్రి జహంగిర్‌బాషా(64) గురువారం తెల్లవారు జామున గుండెపోటుకు గురై మృతి చెందాడు. కుమారుడు మృతి రోజు కుటుంబీకులు, బంధువులు, స్నేహితుల నడుమ కుమారుడి అంత్యక్రియలు చేశాడు. కుమారుడిని తలచుకుంటూ మనస్థాపంతో గుండెపోటు రావడంతో మృతి చెందాడు. ఈ సంఘటనతో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబాకి పెద్దదిక్కుగా ఉన్న జహంగిర్‌బాష, ఆసరగా ఉన్న రబ్బాని గుండెపోటుతో మృతి చెందడంతో కుటుంబీకులు కన్నీటి పర్యంత మయ్యారు. తండ్రి జహంగిర్‌బాషా గ్రామ పంచాయతీలో దినబండ్ల మార్కెట్ వేలం పాట పాడి వచ్చిన ఆదాయంతో కుటుంబ పోషణ చేసేవాడు. కుమారుడు రబ్బాని బంగారు పని చేసుకుంటూ కుటుంబానికి ఆసరాగా ఉండేవాడు. జహంగిర్‌బాషాకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రబ్బానికి భార్య, కూతురు ఉన్నారు.

కేసీ ఉప కాల్వలోపడి మహిళ..



సోమక్క మృతదేహం

శిరివెళ్ల, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోవిందపల్లె గ్రామ సమీపంలో కేసీ ఉప కాల్వలో పడి ఓ మహిళ మృతి చెందింది. శిరివెళ్ల ఎస్ఐ చిన్న పీరయ్య తెలిపిన వివరాలివీ.. గోవిందపల్లెకు చెందిన సోమక్క (54) కొంత కాలంగా మూర్ఛ వ్యాధితో బాధపడుతుండేది. ఈ నెల 5వ తేదీన కేసీ ఉపకాల్వలో దుస్తులు ఉతికేందుకు వెళ్లిన సమయంలో మూర్ఛ రావడంతో ప్రమాదవశాత్తు కాల్వలోపడి ఊపిరాడక మృతి చెందింది.గురువారం ఉదయం సోమక్క మృతదేహాన్ని కాల్వ నుంచి బయటకు తీసి పంచనామా నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతురాలి కుమారుడు రమావత్ గోపాల్ నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిన్న పీరయ్య వెల్లడించారు.

డైస్‌ను పరిశీలించిన న్యాయాధికారి



అధికారులతో మాట్లాడుతున్న లీలా వెంకటశేషాద్రి

కర్నూలు హాస్పటల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం (డైస్)ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, డీఎంహెచ్‌వో డా.పి. శాంతికళతో కలిసి పరిశీలించారు. డీఎంహెచ్‌వో, ఆర్‌బీఎస్‌కే జిల్లా కోఆర్డినేటర్ డా.కే. శైలేష్ కుమార్, మేనేజర్ షేక్ ఇర్ఫాన్ ౦ నుంచి 18 సంవత్సరాల పిల్లలకు అందించే వైద్యసదుపాయాలను న్యాయమూర్తికి వివరించారు. కేంద్రంలో పుట్టుకతో లోపం ఉన్న చిన్నారులకు, చెవి, కంటి విటమిన్ మానసిక లోపం గల పిల్లలకు శిక్షణ పొందిన వైద్యులచే ఉచిత వైద్యం అందిస్తున్నామని డీఎంహెచ్‌వో వివరించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్, ఇంటింట సర్వే నిర్వహించడానికి న్యాయవాదులు, పారా లీగల్ వలంటీర్లు, ఆశా, ఏఎన్ఎంలు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లతో టీమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఫిబ్రవరి 10 నుంచి 24వ తేదీ వరకు విభిన్న సామర్థ్యం గల పిల్లలను, ఆరోగ్య లోపాలు ఉన్న పిల్లలను గుర్తించి డైస్‌లో చికిత్సలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కరుణజ్యోతి, పారా లీగల్ వలంటీర్లు డా. రాయపాటి శ్రీనివాసులు, సుధ, హేమంత్, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు జ్యోష్ణ లక్ష్మి, డెమో శ్రీనివాసులు పాల్గొన్నారు.

హైకోర్టులో పిల్ వేయడం దురదృష్టకరం



నేషనల్ లాయర్స్ ఫోరం అధ్యక్షుడు జయరాజు

కర్నూలు లీగల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పిల్ దాఖలు చేయడం దురదృష్టకరమని.. స్వీయ ప్రచార ప్రయోజనాల కోసమే ఇలా దాఖలు చేశారని నేషనల్ లాయర్స్ ఫోరం అధ్యక్షుడు వై. జయరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. శ్రీబాగ్ ఒప్పందం మేరకు కర్నూలులో హైకోర్టు కానీ, రాష్ట్ర రాజధాని గానీ ఏర్పాటు చేయాలని, అయితే దీనిని వ్యతిరేకిస్తూ దాఖలైన పిల్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. ఈ పిల్‌లో పొందుపరిచిన అభ్యంతరాలు అవాస్తవమని అన్నారు. కాబట్టి దానిని ఉపసంహరించుకుని రాయలసీమ అభివృద్ధికి సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

డీజీపీని కలిసిన గోగిశెట్టి నరసింహారావు



డీజీపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న గోగిశెట్టి నరసింహారావు

శిరివెళ్ల, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): శిరివెళ్ల మండలం వీరారెడ్డిపల్లె గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గోగిశెట్టి నరసింహారావు డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా ఇటీవల బాధ్యతలు చేపట్టడంతో మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో గోగిశెట్టి నరసింహారావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నంద్యాల, కర్నూలు జిల్లాల్లోని పలు అంశాలపై టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గోగిశెట్టి నరసింహారావు డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో చర్చించారు.

రుణాల దరఖాస్తు గడువు పెంపు : కలెక్టర్

కర్నూలు ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 6: (ఆంధ్రజ్యోతి): బీసీ, ఈడబ్ల్యూఎస్ రుణాల కోసం దరఖాస్తులు చేసుకునేందుకు ఈ నెల 12వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా తెలిపారు. ఈ రుణాల దరఖాస్తు కోసం లబ్ధిదారుల సౌకర్యార్థమై గడువు తేదీని పెంచినట్లు తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

శివరాత్రి ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఈవో శ్రీనివాసరావు

శ్రీశైలం, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): శ్రీశైల మహాక్షేత్రంలో ఫిబ్రవరి 19 నుంచి మార్చి 1 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఏర్పాట్లను గురువారం ఆలయ ఈవో ఎం. శ్రీనివాసరావు, ఇంజనీరింగ్, తాగునీటి సరఫరా విభాగం అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈవో మాట్లాడుతూ భక్తులకు అసౌకర్యం కలగకుండా పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు నీటిని క్లోరినేషన్ చేయాలన్నారు. తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. క్షేత్ర పరిధిలో తాగునీటి ట్యాంకులు ఏర్పాటుతో పాటు వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. గణేశ్ సదనం ముందు ఏర్పాటు చేస్తున్న మినీ కల్యాణ కట్ట, సెంట్రల్ పార్కింగ్ ప్రదేశాలను పరిశీలిచారు. సీఆర్వో కార్యాలయం పక్కన పార్కింగ్ ప్రదేశంలో ప్రసాదం విక్రయం కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆలయ సిబ్బందిని ఆదేశించారు. ఈఈలు బాలమురళీ కృష్ణ, నరసింహారెడ్డి, డీఈ చంద్రశేఖర శాస్త్రి, ఏఈ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

వక్ఫ్ స్థలాల గుర్తింపు

నంద్యాల, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): బండి ఆత్మకూరు మండల పరిధిలో 72 ప్రాంతాల్లోని వక్ఫ్ స్థలాల జాబితాను ప్రభుత్వం గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. జీవో నెంబర్ 16, వక్ఫ్ చట్టం 1995, నెంబరు 43 కింద సదరు స్థలాలను సమగ్ర జాబితాను ఆశాఖ కమిషనర్‌తో పాటు జిల్లా కలెక్టర్, ఆశాఖ మంత్రికి లిఖితపూర్వకంగా పంపినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

శ్రీ మహానందీశ్వరస్వామి వారి దేవస్థానము, మహానంది, నంద్యాల జిల్లా.
ఆర్.సి.నెం.సి1/1350/2024, తేది: 06-02-2025 — షార్ట్ టెండర్ ప్రకటన

ఈ దిగువ తెలిపిన పనులకు అనగా వ.నెం.1 కి ఇ-ప్రొక్యూర్‌మెంట్ మరియు వ.నెం.2నకు సీల్డు కొటేషన్స్ తేదీ : 12.02.2025న నిర్వహించబడుచున్నవి.

వ.నెం. పని పేరు.	
	1.దేవస్థానము యొక్క నాగనంది సదనము వసతి విభాగములో 12 గదులను Demolish చేయుట.
	2.మహాశివరాత్రి సందర్భముగా కంప్యూటర్ సెట్స్-2, థర్మల్ ప్రింటర్లు-6, బ్యాటరీలు-6 & ఇతరములు సరఫరా చేయుట.
	3.దేవస్థానము నందు గల పాత జనరేటర్ అమ్మకము (ఉన్నది ఉన్నట్లుగా)

గమనిక : వ.నెం.2నకు సంబంధించిన సీల్డు కొటేషన్ల తేదీ :12.02.2025న కార్యాలయం నందు ఉంచబడు సీల్డు కొటేషన్ బాక్స్ నందు ఉదయం గం.11:00ల లోపు దాఖలు చేయవలెను. వ.నెం.3నకు తేదీ : 12.02.2025న కేవలం బహిరంగ వేలం నిర్వహించబడును. మిగతా వివరముల కొరకు www.tender.apeprocurment.gov.in ను మరియు 08514-34726 ద్వారా సంప్రదించగలరు.
సం/- ఎస్.శ్రీనివాసరెడ్డి, కార్యనిర్వహణాధికారి





ముస్లీం వివాహ సంబంధాలు
బిజినెస్, సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ టీచర్స్, బ్యాంక్, పోస్టల్, రైల్వే, పోలీస్, డిఫెన్స్, డాక్టర్ సంబంధాలు కలవు. స్టార్ ముస్లీం మ్యారేజ్ బ్యూరో, నంద్యాల జిల్లా. సెల్: 87908 44959 (2వ సంబంధాలు కలవు)
AJL-229055

బంగారం కొనబడును
[illegible] స్పాట్ క్యాష్ [illegible] గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647
AJA-226804

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి



కర్నూలు

కర్నూలు ● కోడుమూరు ● పాణ్యం

విజిలెన్స్ విస్తృత తనిఖీలు

● పాల కేంద్రాల్లో సోదాలు



పాల కేంద్రంలో తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

కర్నూలు క్రైం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): నంద్యాల చెక్‌పోస్టు ప్రాంతంలో ఉన్న పాల కేంద్రాలపై విజిలెన్స్ అధికారులు విస్తృత తనిఖీలు చేశారు. విజిలెన్స్ ఎస్పీ చౌడేశ్వరి ఆదేశాల మేరకు సీఐ పవన్ కిషోర్, యుగంధర్‌బాబు ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేశారు. నంద్యాల చెక్‌పోస్టు ప్రాంతంలో ఉన్న ఓ షాపులో విడిగా పాలు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. అలాగే ప్రముఖ కంపెనీల నేయి ప్యాకెట్లలో సాధారణ నేయి కలిపి కల్తీ చేసి విక్రయిస్తున్నట్లుగా విజిలెన్స్ అధికారుల విచారణలో తేలింది. అలాగే భూపాల్‌నగర్, నంద నవపల్లి సమీపంలో ఉన్న ఎల్‌వీరెడ్డి డెయిరీ ఫాంలో తనిఖీలు చేశారు. పాల ప్యాకెట్లపై తయారీ తేదీ, ఎక్స్‌పైరీ తేదీ ఉండక పోవడం గుర్తించారు. అలాగే పాల శాంపిల్స్ సేకరించి హైదాబాదులోని ల్యాబ్‌కు పంపించారు.

● టీవీ-9 ప్రజానగర్ కాలనీలో ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బాలశివుడు అనే వ్యక్తి 28 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించి వాటిని సీజ్ చేశారు. సీజ్ చేసిన బియ్యాన్ని పౌరసరఫరా శాఖల అధికారులకు అప్పగించారు. బాలశివుడుపై తాలుకా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

నూతన కమాండెంట్‌ను కలిసిన కమిషనర్



ఏపీఎస్‌పీ కమాండెంట్ దీపికకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కమిషనర్ రవీంద్రబాబు

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ పోలీస్ కర్నూలు రెండో బెటాలియన్ కమాండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన ఎం.దీపిక పాటిల్‌ను నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం పటాలం పరిపాలన విభాగ కార్యాలయంలో కమాండెంట్‌ను కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట డీఎస్పీ మహబూబ్‌బాషా ఉన్నారు.

ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుల నియామకం

ఓర్వకల్లు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): కాల్వబుగ్గ రామేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 25 నుంచి మార్చి 2వ తేదీ వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఉత్సవ కమిటీ సభ్యులను దేవదాయ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారని ఈవో మద్దిలేటి గురువా రం తెలిపారు. కమిటీ సభ్యులుగా కాటినేని నారాయణ, కాకి రామచంద్రుడు అలియాస్ దేవేంద్ర, మాశపోగు వెంకటలక్ష్మి, లొద్దిపల్లె వెంకటలక్ష్మి, ఎం.లక్ష్మీదేవి, ఎం.పెద్ద మల్లయ్య, బి.ప్రభావతమ్మ, రామాంజనేయశర్మ, తెలుగు లక్ష్మీదేవి, బజారి పద్మావతి, నేనావత్, నంది కామ్లాత్, మధ్వ నాయక్, కే.లక్ష్మీనరసింహాశర్మలను నియమించినట్లు ఈవో తెలిపారు.

లోవోల్టేజీ సమస్యను పరిష్కరించండి

కల్లూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): 29వ వార్డు సవారితోట కాలనీలో లోవోల్టేజీ సమస్య పరిష్కరించాలని సీపీఎం నాయకులు సుధాకరప్ప, జి.ఏసు డిమాండ్ చేశారు. గురువారం కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏఈ కవితకు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు గత కొంతకాలంగా లోవోల్టేజీతో ఎలక్ట్రానిక్ పరికరాలు పాడయిపోతున్నాయని ఏఈకి వివరించారు.

గిరిజనుల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

కర్నూలు కలెక్టరేట్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధికి అధిక నిదులు కేటాయించాలని టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప కోరారు. టీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం రాజమండ్రిలోని నన్నయ విశ్వవిద్యాలయం లో గిరిజన సాంస్కృతిక మహోత్సవం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా రాగిరి చంద్రప్ప మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించాలని, గిరిజన విద్యార్థులకు డైట్, కాస్మో టిక్ చార్జీలు పెంచాలని కోరారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): బీసీ కార్పొరేషన్ అందించే రుణాలను బీసీలంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సత్రం రామకృష్ణుడు, బీసీ విభాగం రాష్ట్ర నాయకులు తిరుపాల్‌బాబు గురువారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ సంబంధ కార్యక్రమాలు, పరిశ్ర మలు, చిన్నతరహా వ్యాపారం, సేవలు, రవాణా విభాగం వంటి సెక్టార్లకు సంబంధించిన యూనిట్లకు సబ్సిడీ మంజూరు చేస్తారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ఈనెల 7వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఎస్టీయూ జిల్లా స్థాయి ఉద్యమ శిక్షణ తరగతులు



అభివాదం చేస్తున్న ఎస్టీయూ నాయకులు

కర్నూలు ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): స్థానిక సలాం ఖాన్ ఎస్టీయూ భవనంలో ఈ నెల 8, 9 తేదిల్లో రెండు రోజుల పాటు ఎస్టీయూ జిల్లా స్థాయి ఉద్యమ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఎస్ గోకారి, కార్యదర్శి జనార్దన్ తెలిపారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులలో ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి, మాజీ రాష్ట్ర నాయకులు షణ్ముర్తి, హెచ్.తిమ్మన్న హాజరవుతార న్నారు. ఉద్యమ చరిత్ర, నాయకత్వ లక్షణాలపై శిక్షణ ఇస్తారన్నారు. ఈ సమావేశంలో గోవిందు, నాగేశ్వరరావు సురేష్ సుంకన్న పాల్గొన్నారు.

గోకుల షెడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

సి.బెళగల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): గోకుల షెడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఆదేశించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశ భవనంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంక్‌ల దగ్గర అపరిశుభ్రం ఉన్న గుంత లను పూడ్చివేయాలని, మురుగు కాలువల్లో ఉన్న తాగునీటి పైపులైను తొలగించాలని, బోర్లు, విద్యుత్ మోటార్లకు మరమ్మతులు చేయించాలని అన్నారు. ఈసమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గోనె నాయక్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈ శ్రీనివాసులు

ఎండిపోయిన కాల్వ బుగ్గ

● ఏడేళ్లుగా రామేశ్వరుడి అభిషేకానికి బోరు నీరే దిక్కు
● భక్తులకు తప్పని తిప్పలు

ఓర్వకల్లు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): బుగ్గరామేశ్వర స్వామి దేవస్థానం జిల్లా కేంద్రానికి 33 కిలోమీటర్ల దూరంలో ఓర్వకల్లు మండలంలో జాతీయ రహదారి పక్కన ఉంది. చుట్టూ ఎర్రమల కొండలు,



వాగులో పేరుకుపోయిన పాచి

కొబ్బరి చెట్లు, పచ్చని తోటల అందాల నడుమ ప్రకృతి ఒడిలో ఒదిగిపోయినట్లు ఈ క్షేత్రం కనువిందు చేస్తుంది. ఇక్కడ వివాహం చేసుకున్న జంటలు శివపార్వతుల వలే అన్యోన్యంగా ఉంటారని భక్తుల విశ్వాసం. కాల్వ బుగ్గ రామేశ్వరం సార్థక నామధేయంగా విరాజిల్లుతుండేది. పుష్కలంగా నీటి వనరులతో పచ్చని ప్రకృతిలో దేవస్థానం కనువిందు చేసేది. ఇటీవల ఇక్కడ నీటి వనరులు ఎండిపోయాయి. ఏడేళ్లుగా నీటి కరువు శాపంగా మారింది. కనీసం స్వామి వారి అభిషేకానికి సైతం చుక్క నీరు లేకపోవడంతో బోరు నీటినే అభిషేకానికి వాడుతున్నారు. ప్రతి ఏటా పెళ్లిళ్ల సీజన్‌లో వందల సంఖ్యలో వివాహాలు జరుగుతుంటాయి. శివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులు వేలాదిగా తరలివస్తారు. శివదీక్ష మాలదారులు పెద్ద సంఖ్యలో దేవస్థానం వద్ద బస చేస్తుంటారు. భక్తుల సౌకర్యం కోసం ప్రత్యామ్నాయ చర్యగా దేవస్థానం వారు అక్కడి మూడు బోర్ల నుంచి పైపులైన్ ద్వారా రెండు కోనేర్లకు నీరు నింపుతున్నారు. గతంలో ఈ క్షేత్రంలో పుట్టిన నీటి బుగ్గ వల్ల రెండు పుష్కరిణిలు నిత్యం స్వచ్ఛమైన నీటితో కళకళలాడేవి. అంతేగాక పక్కనే ఉన్న వాగులో నీరు పుష్కలంగా ప్రవహిస్తుండటంతో హుస్సేనాపురం, కాల్వ పరిధిలోని 300 ఎకరాలకు ఎల్లప్పుడూ సాగునీరు, మరో ఏడు గ్రామాలకు తాగునీరు అందేది. ప్రకృతి వైపరీత్యాల వల్ల గత ఏడేళ్లుగా భూగర్భ జలాలు ఇంకిపోవడంతో ప్రస్తుతం నీరు లేక వాగు రెండు వైపులా చెత్త చెదారం,



నీరు లేక వెలవెలబోతున్న చిన్న కోనేరు

పాచి పేరుకుపోయింది. నీటి బుగ్గను నమ్ముకున్న పొలాలు బీడుగా మారి పంటల సాగు తగ్గిపోయింది. క్షేత్రానికి రెండు కళ్ల వలే ఆకర్షణీయంగా ఉండే పెద్ద పుష్కరిణి, చిన్న పుష్కరిణి నీరు లేక ఒట్టిపోయి కళావిహీనంగా మారాయి. భక్తులు స్నానం చేయడానికి నీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 25 నుంచి మార్చి 2వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగనున్నందున నీటి కొరత సమస్యపై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. 200 ఏళ్ల ఆలయ చరిత్ర, క్షేత్ర సౌందర్యమంతా నేడు క్షీణించిపోతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నీటి కరువు బాధాకరం



నీటి బుగ్గ వల్లే ఈ క్షేత్రానికి కాల్వ బుగ్గ రామేశ్వరం అనే పేరు వచ్చింది. గతంలో ఇక్కడ నీరు పుష్కలంగా కనపడేది. ఏడేళ్ల నుంచి నీటి బుగ్గ మాయమై నీటి కరువు ఏర్పడటం బాధాకరం. కోనేర్లు ఎండిపోవడంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు.

- గొల్ల నాగరాజు, భక్తుడు

కాల్వబుగ్గకు నీరు సరఫరా చేయాలి



ముచ్చుమర్రి నుంచి గుట్టపాడు సమీపంలోని ఉక్కు పరిశ్రమకు పైపులైన్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ఆ నీటిని కాల్వబుగ్గ దేవస్థానానికి కూడా సరఫరా చేస్తే భక్తులకు, క్షేత్రం అభివృద్ధికి ఉపయోగకరంగా ఉంటుంది. అంతేగాక 300 ఎకరాలకు సాగునీరు అందుతుంది.

- గడేకారి శేఖర్, భక్తుడు

భక్తులకు ఏ సమస్య రానివ్వం



ఈ ఏడాది శివరాత్రి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ముఖ్యంగా భక్తుల కోసం ప్రత్యామ్నాయంగా మూడు బోర్ల ద్వారా రెండు కోనేర్లకు నీటిని సరఫరా చేస్తున్నాం. ఆలయం పక్కన వాగులో చెత్త చెదారం, పాచిని శుభ్రం చేయిస్తాం. భక్తులకు ఎలాంటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటాం.

- మద్దిలేటి, ఈవో కాల్వబుగ్గ దేవస్థానం

అనధికార కటౌట్లతో ప్రమాదాలు

● పట్టించుకోని అధికారులు
● ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): నగరంలోని ప్రధాన కూడళ్లలో అనధికారికంగా కటౌట్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రజాప్రతినిదులు జన్మదిన శుభాకాంక్షలతోపాటు నగరానికి విచ్చేయుచున్న సందర్భంలోను కటౌట్లు ఏర్పాట్లు చేస్తున్నారు. కటౌటు ఏర్పాటు చేశాక రెండు రోజుల తరువాత దానిని తొలగించాలి. అయితే ఎవ్వరు కూడా తొలగించడంలేదు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. రెండురోజుల క్రితం బళ్లారి చౌరస్తా కూడలిలోని ఎంజీబీ పెట్రోలు బంకు వద్ద ఏర్పాటు చేసిన నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి కటౌటుపై ఎలక్ట్రికల్ హెవీటెన్షన్ లైవ్ వైర్లపై పడటంతో విద్యుత్ అంతరాయం ఏర్పడి ఎంజీబీ కార్యాలయంలోని కంప్యూటర్లు, సీపీయూ, ప్రింటర్లు కాలిపోయాయి. దీంతో తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో పెట్రోలు పంపు వద్ద డీయూ పంపులు అన్ని ఫెయిల్ అవ్వడంతో అమ్మకాలను నిలిపివేశారు. అదృష్టవ శాత్తు ప్రధాన రహదారిపై ప్రయాణించే ప్రజలకు ఎలాంటి గాయాలు కాలేదు. ఇంత ప్రమాదకరమైన కటౌట్లు ఏర్పాటుకు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు ఎందుకు అనుమతులు ఇస్తున్నారో అర్థం కావడం లేదని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయంపై అధికారులను వివరణ కోరగా ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్నారన్నారు.

భారీ కటౌట్‌లను తొలగించాలి: నగరంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన భారీ కటౌట్లను తొలిగించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాఘ వేంద్ర, నగేష్ మున్సిపల్ అధికారులను కోరారు. గురువారం బళ్లారి చౌరస్తాలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి భారీ కటౌట్ కూలీ విద్యుత్ తీగలపైన పడి పోవడం, విద్యుత్‌షార్ట్ సర్క్యూట్ వల్ల కంప్యూటర్లు, ల్యాప్‌ట్యాప్‌లు పాడైపోవడం 5 గం టల పాటు పెట్రోల్ బంకు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.



బళ్లారి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి కటౌటు

ఎస్‌జీఎఫ్ క్రికెట్ సెమీ ఫైనల్‌కు చేరిన ఏపీ జట్టు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అండర్-17 క్రికెట్ జట్టు

కర్నూలు స్పోర్ట్స్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): హర్యానాలో జరుగుతున్న నేషనల్ స్కూల్ గేమ్స్ అండర్-17 క్రికెట్‌లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జట్టు ఢిల్లీ జట్టుపై గెలుపొంది సెమీ ఫైనల్‌కు చేరింది. మొదట బ్యాటింగ్ చేసిన ఏపీ జట్టు 20 ఓవర్లలో 149/4 పరుగులు చేసింది. లక్ష్య చేధనలో ఢిల్లీ జట్టు 20 ఓవర్లలో 120/9 పరుగులు చేసి ఓటమి చెందింది. కర్నూలు జిల్లా క్రీడాకారులు సహస్ర రెడ్డి 29 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. ముబీనా 3 ఓవర్లు వేసి 2 వికెట్లు, ప్రవళ్లిక రెడ్డి 3 ఓవర్లు బౌలింగ్ చేసి ఒక వికెట్ తీసి ఆంధ్రప్ర దేశ్ జట్టు గెలుపులో కీలకపాత్ర పోషించారు.

ఉపాధి పనులను వినియోగించుకోవాలి



గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో రాముడు

కోడుమూరు రూరల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): ప్రజలు వలసలు వెళ్లకుండా ఉపాధి పనులు వినియోగించుకోవాలని ఎంపీడీవో రాముడు, ఏపీవో మోదీన్‌బాషా సూచించారు. గురువారం పులకుర్తి గ్రామంలో ఉపాధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి పనుల్లో 50 మందితో ఒక శ్రమశక్తి సంఘం ఏర్పడవచ్చని, వందరోజులు పూర్తి చేసుకున్న వారి విద్యార్హతను బట్టి ఉపాధి రంగంలో శిక్షణ ఇప్పిస్తామన్నారు. అనంతరం మినీ గోకుల షెడ్లను పరిశీలించారు. టీఏలు పురుషోత్తం, రవి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): నగరంలోని 23వ వార్డు శ్రీరామ్‌నగర్‌లో సమస్యలను పరిష్కరించాలని కులవివక్ష పోరాట సమితి నగర కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. గురు వారం ఎంహెచ్ అప్పా పాఠశాల సమీపంలో సమితి బృందం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల వద్ద కల్వర్టులను నిర్మించాలన్నారు. బాబురావు, జాన్సన్, పరమేష్, సతీష్ పాల్గొన్నారు.

వివాహాలకు డీజేలు పెడితే చర్యలు

సి.బెళగల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో వివాహాలకు డిజేలు పెడితే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తిమ్మారెడ్డి హెచ్చరించారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లో శుభకార్యాలు జరుపుకునే వారికి డిజేల అనుమతి లేదన్నారు.

డైరీ ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న డీటీవో రామచంద్రరావు, అధికారులు

కర్నూలు కలెక్టరేట్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): జిల్లా ఖజానా శాఖ కార్యాలయంలో గురువారం ఖజానా, లెక్కల సర్వీసు అసోసియేషన్ డైరీ-2025ని జిల్లా ఖజానా అధికారి రామచంద్రరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏటీవో జయలక్ష్మి, సుబ్బరాయుడు, రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షులు పలనాటి సునీల్ కుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

గుండెజబ్బులపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న డీసీహెచ్ఎస్ ఆఫీసర్ శ్రీనివాసులు

ఓర్వకల్లు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): గుండె జబ్బులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని డీసీహెచ్ఎస్ ఆఫీసర్ శ్రీనివాసులు సూచించారు. గురువారం ఓర్వకల్లులోని సీహెచ్‌సీలో మెడి కల్ ఆఫీసర్ డాక్టర్ మంజుల ఆధ్వర్యంలో రోగులకు స్టెమి చికిత్సపై అవగాహన కల్పించారు. గుండె జబ్బుల మరణాల గురించి వివరిం చారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ గుండెపోటు వచ్చేటప్పుడు ఛాతి నొప్పి, గుండె దడ, ఎడమ భోజం లాగడం, ఆయాసం రావడం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటా యన్నారు. అలాంటి లక్షణాలు ఉంటే మొదటి గంటలోపే ఆసుప త్రికి వస్తే ప్రాథమిక పరీక్షలు నిర్వహించి రూ.45వేలు విలువగల పెనెక్టిక్ ప్లస్ ఇంజెక్షన్ ఉచితంగా వేస్తామన్నారు. తద్వారా గుండె పోటును నివారించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు దాదాబాషా, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి

ఓర్వకల్లు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. గురువారం మండలంలోని శకునాల, కాల్వ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పనులు నాణ్యతగా చేపట్టాలన్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి కూలీకి పనులు కల్పించాలని టెక్నికల్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఆయన వెంట ఏపీవో కుమారసాయినాథ్, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేటిలు ఉన్నారు.

అర్హులందరికీ ఇంటిస్థలాలు ఇవ్వాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న గ్రామస్థులు

కర్నూలు రూరల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): కర్నూలు మండలం బి.తాండ్రపాడు గ్రామంలో అర్హులైన పేదలందరికీ మూడు సెంట్ల స్థలం ఇచ్చి పట్టాలు ఇవ్వాలని కోడుమూరు నియోజకవర్గ టీడీపీ నాయకుడు పేరపోగు పెద్దలక్ష్మన్న డిమాండ్ చేశారు. గురువారం కర్నూలు రూరల్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బి.తాండ్రపాడు గ్రామస్థులతో కలిసి ఆయన ధర్నా చేశారు. ఈసందర్భంగా లక్ష్మన్న మాట్లాడుతూ బి.తాండ్రపాడులో సర్వే నెంబరు 344లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిలో ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు.

ప్రమాదకరంగా మ్యాన్ హోల్

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): నగరంలోని 18వ వార్డు రైస్ మిల్లు వద్ద మ్యాన్ హోల్ ప్రమాదకరంగా మారింది. మ్యాన్‌హోల్ పగిలిపోయి రోజులు గడుస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మ్యాన్ హోల్‌కు మూతలేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల రాత్రి సమయాల్లో వాహనదారులు కూడా కిందపడిన సంఘటనలు ఉన్నాయి. తక్షణమే మ్యాన్ హోల్‌ను మూసివేయాలని స్థానికులు కోరుతున్నారు.



తెరిచి ఉంచిన మ్యాన్ హోల్

బీసీలకు 34 శాతం రిజర్వేషన్‌పై హర్షం

సీఎంకు ధన్యవాదాలు తెలిపిన యాదవ సంఘం నాయకులు



మాట్లాడుతున్న జిల్లా యాదవ సంఘం నాయకులు

కల్లూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): బీసీలకు 34 శాతం రిజ ర్వేషన్ల అమలుకు ఏపీ కేబినేట్ ఆమోదం తెలపడంపై జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు అయ్యన్న యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వ ర్యంలో ఆదర్శ విద్యాసంస్థల అధినేత తిమ్మయ్య, డాక్టర్ బాలమ ద్దయ్యతో కలిసి సంఘ కార్యాలయంలో సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా అయ్యన్న యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు చొరవతో బీసీలకు 34శాతం రిజర్వేషన్లకు మంత్రిమండలి ఆమోదం తెలపడం శుభపరిణామన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయ కులు క్రిష్ణయ్య, కె.పరమేష్, బీజేపీ నాయకుడు నాగరాజు, శేషఫణి, నాగేశ్వర్, శ్రీరాం, నారాయణ, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌యాదవ్, విజయ్ పాల్గొన్నారు.

కర్నూలు అర్బన్: తెలుగుదేశం పార్టీ బీసీలకు 34 శాతం రిజర్వేషన్ ప్రకటించి మరోసారి బీసీల పక్షపాతి అని నిరూపించుకుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ జాతీయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై. నాగేశ్వరరావు యాదవ్ అన్నారు. గురువారం నగరంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో బీసీలకు రక్షణ చట్టం గురించి మంత్రి వర్గంలో చర్చించడం, చట్టసభ లో 34 శాతం రిజర్వేషన్లు, జనాభా దామాషా ప్రకారం, కులగణన గురించి కేం ద్రానికి లేఖ రాయడం మంత్రి వర్గం ఆమోదించడం లాంటివి జరిగిపోయాయని అన్నారు.

సర్వభూపాల వాహనంపై శ్రీవారి విహారం

కర్నూలు కల్చరల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): నగరంలోని సంకల్‌బాగ్‌లోని హరిహర క్షేత్రంలో శ్రీవారి 19 వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి, అమ్మ వార్ల మూల మూర్తులకు అభిషేకం, అర్చనలు, మహా హారతులిచ్చారు. సాయంత్రం స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పూలతో అలం కరించిన సర్వభూపాల వాహనంపై ఆసీనింపజేసి, సంకల్‌బాగ్, ఎన్ఆర్ పేట, కొత్తపేట తదితర ప్రాంతాల్లో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్ష కార్యదర్శులు సండేల్ చంద్రశేఖర్, చల్లా నాగరాజ శర్మ, సంఘం ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

● **నేడు శ్రీవారి కల్యాణం:** హరిహర క్షేత్రంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు శుక్రవారం ఉదయం 9 గంటలకు శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీవారి కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు సండేల్ చంద్రశేఖర్ తెలిపారు. కల్యాణం అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ



పుస్తకాలు అందజేస్తున్న సతీష్‌చంద్ర

కర్నూలు కల్చరల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): బెంగళూరుకు చెందిన చార్టెడ్ అకౌంటెంట్ జి.సతీష్‌చంద్ర గురువారం జిల్లా కేంద్ర గ్రంథాలయానికి రూ.10వేల విలువ చేసే పుస్తకాలు వితరణ చేశా రు. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కె.ప్రకాశ్ చేతుల మీదుగా వీటిని అందజేశారు. ఈ సందర్భంగా కె.ప్రకాశ్ మాట్లాడుతూ డీఎస్సీ, బ్యాంకింగ్, గ్రూప్-1, గ్రూప్-2, ఆర్ఆర్‌బీ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. ఈసందర్భంగా పుస్తక దాత సతీష్‌చంద్రను అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ వి.పెద్దక్క, లైబ్రేరియన్ బాషా పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలనపై అవగాహన

కోడుమూరు రూరల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): స్థానిక కస్తూర్బా బాలికల విద్యాలయంలో నులిపురుగుల నిర్మూలనపై గురువారం అవగాహన కల్పించారు. అనంతరం కోలోకేటెడ్ వైద్యాధికారి శ్రీమంత్ మాదన్న, వైద్యసిబ్బంది పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా శ్రీమంత్ మాదన్న మాట్లాడుతూ కడుపులో నులిపురుగులతో ఆకలి మంద గించడం, నీరసం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఏర్పడతాయన్నారు. నులిపురుగులు ఏర్పడకుండా చేతిగోళ్లను శుభ్రంగా ఉంచుకోవాలని, శుభ్రమైన నీరు, ఆహారం తీసుకోవాలన్నారు. మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లోని సుమారు 11,920 మంది విద్యార్థులకు ఈనెల 10న మాత్రలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కమాల్‌సాహెబ్ పాల్గొన్నారు.

విధులకు సకాలంలో హాజరు కావాలి

సి.బెళగల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): సచివాలయ సిబ్బంది విధులకు సకాలంలో హాజరు కావాలని, లేకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని ఎంపీడీవో రాణెమ్మ అన్నారు. గురువారం మండ లంలోని పోలకల్లు సచి వాలయాన్ని ఎంపీడీవో తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి కార్యాలయంలో లేకపోవడంతో వారిపై ఆమె మండిపడ్డారు.

మట్టి తరలిస్తే చర్యలు : తహసీల్దార్

పత్తికొండ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా మట్టి తరలిస్తే కఠినచర్యలు తప్పవని తహసీల్దార్ రమేష్ హెచ్చరించారు. పలుసార్లు హెచ్చరికలు జారీచేసినా, అక్రమార్కులు రాత్రివేళల్లో తరలిస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. ఇకపై ఎక్స్‌కవేటర్‌కు రూ.లక్ష, ట్రాక్టర్లు పట్టుబడితే రూ 25వేల జరిమానా జరిమానా విధిస్తామని మరోమారు తరలిస్తే వాహనాలను సీజ్‌చేస్తామన్నారు.

చంద్రబాబుతోనే అభివృద్ధి



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

మద్దికెర, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని టీడీపీ నాయకులు భీమరాజు, గౌడుగు సతీష్ కుమార్, నీటి సంఘం అధ్యక్షుడు మునిరెడ్డి, ప్రసాద్, సంజప్ప అన్నారు. గురువారం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లో ఎన్నడూ చూడనంత అభివృద్ధి చూస్తున్నామన్నారు. ఏడు నెలల్లో ఇంత అభివృద్ధి ఎన్నడూ చూడలేదన్నారు. వైసీపీ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. తాలుకాలోని 68 చెరువులకు హంద్రీనీవా ద్వారా నీరు నింపేందుకు కృషి చేస్తున్నారన్నారు. మండలంలోని బసినేపల్లి గ్రామంలోని లింగాలవాగు డ్యాంకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

పుస్తకాలు, పెన్నుల పంపిణీ



నోటు పుస్తకాలు, పెన్నులు అందజేస్తున్న హెచ్‌ఎం

పత్తికొండ టౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని భవిత పాఠశాల దివ్యాంగ విద్యార్థులకు బాలికల పాఠశాల హెచ్‌ఎం భ్రమరాంబ పుస్తకాలు, నోటుబుక్స్, పెన్నులు, ప్యాడ్స్‌ను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు శ్రీనివాసులు, తేజ కుమార్, అటెండర్ సారాబీ తదితరులు పాల్గొన్నారు.

మరణ ధ్రువీకరణ జారీపై విచారణ



విచారణ చేస్తున్న డీఎల్‌పీవో లక్ష్మి

వెల్దుర్తి టౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): పంచాయతీలో మరణ ధ్రువీకరణ పత్రాల జారీపై డీఎల్‌పీవో లక్ష్మి గురువారం విచారణ చేశారు. మరణ ధృవీకరణ పత్రాల జారీలో ఇబ్బంది పెడుతున్నారని స.హ. చట్టం, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పిర్యాదులు వచ్చాయన్నారు. మూడేళ్లనుంచి పనిచేస్తున్న ఈఓలను విచారించామన్నారు. ఫిర్యాదులో పేర్కొన్నట్లు మరణాలు ఇక్కడ జరగలేదని, కర్నూలులోనే మరణించినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. జేమ్స్, కృపావరం, ఉపేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపిస్తున్న ఎక్సైజ్ సీఐ

ఆలూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఆలూరు ఎక్సైజ్ పరిధిలోని ఆస్పరి- దేవనకొండకు రహదారిలో కారులో తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ లలిత దేవి, ఎస్ఐ నవీన్ బాబు గురువారం తెలిపారు. 10 బాక్సులను, కారును సీజ్‌చేసి ఒకరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

రాతి దూలాలు సీజ్

వెల్దుర్తి, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): మండలంలో నరసాపురం గ్రామంలో అనుమతి లేకుండా తవ్విన 111 రాతి దూలాలను మైనింగ్ ఆర్ఐ సాంబశివారెడ్డి సీజ్ చేశారు. గురువారం ప్రాంతాన్ని టీఏ బాలనాయక్, వీఆర్వో మౌలాలితో కలిసి తనిఖీ చేశారు.

జాతీయ బ్యాడ్మింటన్‌కు ఎంపిక

ఆదోని, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన స్పెషల్ బ్రాంచ్ ఎస్సై జాన్సన్ కుమారుడు తేజో శామ్యూల్ పాల్ జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తూ, తెలంగాణ తరపున బళ్లారిలో ఈ నెల 7,8,9 తేదీల్లో నిర్వహించే నేషనల్ ఛాంపియన్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు. తండ్రి కూడా బాల్ బ్యాట్మింటన్ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించారని తెలిపారు.

ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి

వెల్దుర్తి, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే శ్యాంబాబు సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని విద్యాకమిటీ చైర్మన్ దాదిపోగు రాజేశ్ అన్నారు. గురువారం మాట్లాడుతూ క్రీడా మైదానం, టాయిలెట్స్, అదనపు తరగతి గదులు నిర్మిస్తున్నామన్నారు. హెచ్‌ఎం చంద్రావతి పాల్గొన్నారు.

దాతల సహకారం అవసరం

ఆదోని అగ్రికల్చర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అవసరమని మున్సిపల్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మల్లికార్జున అన్నారు. గురువారం ఐడీబీఐ బ్యాంక్ సీఎస్ఆర్ నిధుల కింద పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్, మైక్రోస్కోప్ బ్యాంకు మేనేజర్ సోమన్న అందజేశారు. ఉపాధ్యాయులు ఫయాజుద్దీన్ రవి, రంగారెడ్డి, నరసయ్య నిరంజన్ పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షురాలిగా శాంతి

వెల్దుర్తి, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): బీజేపీ మండలాధ్యక్షురాలిగా ఉప్పరి శాంతిని ఎన్నికయ్యారు. కర్నూలులో పార్టీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ పరమహంస ఎంపికచేశారు. తనను ఎంపిక చేసినందుకు నాయకులకు శాంతి కృతజ్ఞతలు తెలిపారు.

పూర్తయ్యేదెన్నడు?



హంపా గ్రామంలో బేస్‌మట్టానికే పరిమితమైన ఆర్‌బీకే కేంద్రం

పూర్తికాని పాల కేంద్రం

మద్దికెర మండలం హంపా గ్రామంలోని ఆర్‌బీకే, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్, పాల కేంద్రం, సచివాలయాల భవనాల పనులు ఆగిపోయాయి. సచివాలయ భవనానికి రూ.30లక్షలు, ఆర్‌బీకే భవనానికి రూ.23 లక్షలు, హెల్త్ క్లీనిక్ రూ.20లక్షల నిధులు మంజూరయ్యాయి. అయితే వైసీపీ నాయకుల అవినీతితో పనులు ఆగిపోయాయి. కాంట్రాక్టరు కూడా పత్తాలేడు. అలాగే పాల కేంద్రం కూడా పూర్తికాలేదు. అధికారులు స్పందించాలని మండల ప్రజలు కోరుతున్నారు. **- మద్దికెర**

పలకల పంపిణీ

ఆదోని అగ్రికల్చర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని తిరుమల నగర్ కాలనీవాసులు గురువారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పలకలను అందజేశారు. ఏపీటీఎఫ్ మాజీ ఉపాధ్యక్షుడు రఘురామయ్య, గరుడాద్రి దత్తాత్రేయ శర్మ, హెచ్‌ఎం నిర్మల, మనోహర్ పాల్గొన్నారు.

రుణాలను వినియోగించుకోండి

ఆస్పరి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): బీసీ కార్పొరేషన్ రుణాలను వినియోగించుకోవాలని ఎంపీడీవో గీతావాణి కోరారు. గురువారం మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్‌లో 50, ఈడబ్ల్యూఎస్‌లో నాలుగు, కాపు కార్పొరేషన్‌లో ఐదు ఉన్నాయని, దరఖాస్తు చేసేందుకు నేడు చివరి రోజు అన్నారు.

ముంచిన మినుములు

- వాతావరణ ప్రభావం, వైరస్ దాడితో తగ్గిన దిగుబడి
- తీవ్రంగా నష్టపోయిన రైతులు



ఫొటోలో కనిపిస్తున్న రైతు దేవనకొండకు చెందిన వంట రంగడు. 2.5 ఎకరాల్లో మినుము సాగు చేశాడు. వైరస్ ప్రభావంతో దిగుబడి ఎకరాకు 1.25 క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. దీంతో దిక్కు తోచడం లేదు.

దేవనకొండ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవనకొండ, అలారుదిన్నె, వెలమకూరు, కుంకనూరు గ్రామాల్లో దాదాపై 200ఎకరాలకు పైగా మినుము సాగు చేశారు. పంట సాగుకు ఎకరాకు రూ.25వేల పెట్టుబడి పెట్టారు.

వైరస్ దాడి..

పంట సాగు చేసిన మొదట్లో పంట బాగా పెరిగింది. డిసెంబర్‌లో తుఫాన్ ప్రభావం, అనంతరం వైరస్ దాడితో పంట దెబ్బతింది. దీంతో రైతులు పురుగు మందుల వ్యాపారుల వద్దకు వెళ్లి మందులు తెచ్చి పిచికారీ చేశారు. అయినా వైరస్ అదుపులోకి రాలేదు. దీంతో దిగుబడి తగ్గింది.

తగ్గిన దిగుబడి..

ఎకరాకు 5 నుంచి 6 క్వింటాళ్లు వస్తే రైతుకు కొంత మేలు చేకూరే అవకాశముంది. అయితే ఇప్పుడు ఎకరాకు 1.5క్వింటం మ్రాతమే రావడంతో రైతులు లబోదిబోమంటున్నారు.

రైతులకు సూచనలు ఇస్తాం



రైతులు మమ్మల్ని అడితే సూచనలు ఇస్తాం. కొందరు రైతులు నేరుగా పురుగు మందులు పిచికారీ చేశారు. ఎనిమిది ఎకరాలు మాత్రమే పంట నమోదు చేశారు. **- సురేష్ బాబు, ఏవో**

వేతనాలు ఇవ్వాలని కూలీల వినతి



రోళ్లపాడు తండాలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

తుగ్గలి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): తమకు వేతనాలు చెల్లించాలని ఉపాధి కూలీలు గురువారం కోరారు. మండలంలోని రోళ్లపాడుతాండ, గిరిగిట్ల తదితర గ్రామాల్లో దాదాపు 6వేల మంది కూలీలు పనిచేస్తున్నారు. గత నాలుగు వారాల నుంచి వేతనాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణాలకు వలస వెళ్లి ఉంటే రోజువారీ కూలీ అందేదని, గ్రామాల్లోనే పనులకు వెళ్లాలని అధికారులకు సూచించడంతో పనిచేశామన్నారు. ఏపీవో హేమసుందర్ మాట్లాడుతూ కూలీలు, పనుల వివరాలను నివేదిక ఇచ్చామని, బిల్లులు నేరుగా కలీల ఖాతాలకే వస్తాయన్నారు.

మద్యం ధరల పెంపుకు ప్రభుత్వ నిర్ణయం

- ఎక్సైజ్ సూపరిడెంట్ సుధీర్ బాబు

ఆలూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మద్యం ధరలను 14 శాతం పెంచుతున్నట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఎక్సైజ్ సూపరిడెంటెండ్ సుధీర్‌బాబు తెలిపారు. గురు వారం సాయంత్రం ఆలూరు ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. అనంతరం మద్యం వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. కల్లుగీత ఉపకులాలవారు మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మద్యాన్ని అధిక ధరలకు విక్రయిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

దుకాణాల ప్రక్రియ వేగవతం చేయండి

పత్తికొండ: కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం కేటాయించిన మద్యం దుకాణాల దరఖాస్తుల ప్రక్రియ వేగవంతంచేయాలని ఎక్సైజ్ సూపరిడెంటెండ్ ఆదేశించారు. గురువారం రాత్రి పత్తికొండ ఎక్సైజ్‌స్టేషన్ తనిఖీ చేశారు. సీఐ విశ్వేశ్వరావు, సిబ్బందితో మాట్లాడారు. గీత కార్మికులకు పత్తికొండ పరిధిలో మద్దికెర మండలాన్ని కేటాయించామన్నారు. అయితే ఇప్పటివరకు ఒక్క దరఖాస్తు కూడా ఎందుకు రాలేదని ప్రశించారు. సీఐ మాట్లాడుతూ శుక్రవారం దరఖాస్తులు వేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసిందని తెలిపారు. ఇబ్బందులు లేకుండా దరఖాస్తుల ప్రక్రియ పూర్తిచేయాలని, ఇబ్బందులు తలెత్తితే వెంటనే తమకు సమాచారం అందించాలని వారికి ఆయన సూచించారు.

అద్దెకిచ్చిన గదులకు వేలాలా?

- పంచాయతీ సభ్యుల ఆగ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు

మద్దికెర, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): గ్రామంలోని మెయిన్ బజారు ప్రభుత్వ వైద్యశాల వద్ద పంచాయతీ గదులను ఇప్పటికే అద్దెకు ఇచ్చామని ఇప్పుడు వేలం వేస్తామంటే ఎలా? అని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సర్పంచ్ బండారు సుహాసిని అధ్యక్షతన సభ్యుల సమావేశం నిర్వహించారు. సభ్యులు ఎస్.లక్ష్మినారాయణ, జంబునాథ్ రాయుడు, కవిరెడ్డి కృష్ణ మాట్లాడుతూ గదులను తీర్మానం ద్వారా డీఎల్‌పీవో ఆధ్వర్యంలో అద్దెకు ఇచ్చామన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని తెలిపారు. సలహాదారుడు బండారు ఆంజనేయులు, కార్యదర్శి శివకుమార్, సభ్యులు బాలచంద్ర, ఉష గౌడ్ ఉన్నారు.

ప్రయాణికుల అవస్థలు

- కర్నూలుకు బస్సులు లేక ఇబ్బందులు



రాత్రి 7.15 గంటలకు బస్సు ఎక్కేందుకు ప్రయాణికుల అవస్థలు

ఆదోని అగ్రికల్చర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికులకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించాల్సిన ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో గురువారం ప్రయాణికులు అవస్థలు పడ్డారు. ఆదోని నుంచి కర్నూలుకు సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 7:00 వరకు ప్రయాణికులు పడిగాపులు కాశారు. బసులు వేయాలని డిపో మేనేజర్‌కు పలుమార్లు కోరినా పట్టించుకోవడం లేదని ఉద్యోగులు, ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో డీఎం మహమ్మద్ రఫీను వివరణ కోరగా బస్సులు ఉన్నాయని, లేరని ఎవరు చెప్పారంటూ చిందులు వేశారు.

ముగిసిన వేలాలు

వెల్దుర్తి టౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): బ్రహ్మగుండ క్షేత్రంలో టెంకాయల వేలం పాటలు గురువారం ముగిశాయి. ఆలయ ఇన్స్‌పెక్టర్ రమేష్, ఈవో ఆంజనేయులు నిర్వహించారు. ఎస్.సరోజమ్మ అనే మహిళ రూ.2.80 లక్షలకు దక్కించుకుంది.

మిర్చి రైతులను ఆదుకోవాలి

ఆలూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మిర్చి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) నాయకులు బోయ మునిస్వామి డిమాండ్ చేశారు. గురువారం ఆలూరు మండలం పెద్దహోత్తూరు గ్రామంలో మిర్చి రైతులతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఇతర దేశాలకు ఎగుమతి చేసే సౌకర్యం కల్పించాలన్నారు. మస్తాన్ రంజాన్ నాగరాజు, గోవిందు, ఉచ్చప్ప పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చూస్తాం

మద్దికెర, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య రాకుండా చూస్తామని ఆర్‌డబ్లూఎస్ డీఈ ఖాన్ తెలిపారు. గురువారం ఎల్లమ్మ వీధిలో తాగునీటి సమస్యపై పిర్యాదు రాడంతో పరిశీలించారు. మహిళలతో మాట్లాడుతూ అదనపు పైపులైన్ ఏర్పాటు చేసి తాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఏఈ మయాంక్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, సలహాదారుడు ఆంజనేయు లు, సభ్యులు కవిరెడ్డి కృష్ణ ఉన్నారు.

విగ్రహ ప్రతిష్ఠకు పూజలు

తుగ్గలి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముక్కెళ్ల గ్రామంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్థంభం ఏర్పాటుకు గురువారం పూజలు చేశారు. భక్తులు, దాతలు సహకారంతో నిర్మించిన ఆలయాన్ని ప్రారంభించారు. చెక్కభజన, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున ప్రతిష్ఠ, ధ్వజస్థంభం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

విద్యార్థులు రాణించాలి

మద్దికెర, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణించాలని విద్యాసాయి కళాశాల, పాఠశాల కరస్పాండెంట్ యజ్ఞం వెంకట మాధవ్, ప్రిన్సిపాల్ బాల సునీత సూచించారు. ఆదోనిలో జరిగిన జిల్లాస్థాయి మ్యాథమాటిక్స్ పోటీల్లో బహుమతులు సాధించిన విద్యార్థులు ఆవుల పునీత్, మోక్షిత, నవీన్ అఫ్రీన్‌ను అభినందించారు.

జడ్పీ నిధులతో బోర్లు



బోరును చూపుతున్న జెడ్పీటీసీ సభ్యుడు లింగప్ప

హాలహర్వి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోరి నిట్రవట్టి గ్రామంలో జడ్పీ నిధులతో బోర్లు వేయించామని జడ్పీటీసీ సభ్యుడు లింగప్ప అన్నారు. గురువారం మాట్లాడుతూ రూ.5లక్షలతో తాగునీటి బోరు వేయించామని, తాగునీటి సమస్య తీరిందన్నారు. టీడీపీ నాయకుడు భీమప్ప చౌదరి ఉన్నారు.

వన సంరక్షణ సమితి చైర్మన్‌గా గోవర్ధన్

తుగ్గలి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): వన సంరక్షణ సమితి చైర్మన్‌గా గోవర్ధన్‌ను ఎంపిక చేసినట్లు టీడీపీ నాయకులు, సలహాదారుడు రామచంద్ర తెలిపారు. గురువారం ముక్కెళ్ల గ్రామంలో ఫారెస్టు అధికారులు తేజశ్రీ, రామచంద్రుడు, లక్ష్మణ్ ఆధ్వర్యంలో గోవర్ధన్‌ను చైర్మన్‌గా, వైస్ చైర్మ న్‌గా రంగమునిని ఎన్నుకున్నారు. సభ్య లుగా రామయ్య, శ్రీహరి, లక్ష్మిదేవి, పద్మావతి, మునిరత్నం ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే శ్యాంబాబు చొరవతో ఎన్నుకయ్యామని అడవుల సంరక్షణకు కృషి చేస్తామని చైర్మన్ గోవర్ధన్, సభ్యులు తెలిపారు. సర్పంచ్ సుజాత, టీడీపీ నాయకులు బాలు, చంద్ర తదితరులు ఉన్నారు.

ఇక ఎన్‌వోసీ ఇవ్వం

- సబ్ రిజిస్ట్రార్‌కు తేల్చి చెప్పిన పంచాయతీ కార్యదర్శులు

ఆలూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఇక నుంచి ఎన్‌ఓసీ ఇచ్చేదిలేదని పంచాయతీ కార్యదర్శులు తేల్చి చెప్పారు. గురువారం ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ వేణుగోపాల్‌కు జిల్లా పంచాయతీ అధికారి జారీ చేసిన ఉత్తర్వులను అందజేశారు. కార్యదర్శులు విజయ్, వెంకట్ నాయుడు, ఊరుకుంద, జిలానీ మాట్లాడుతూ ధ్రువీకరణ ఇవ్వడంతో కోర్టు సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, ఉల్లేప్ప, నిఖిల్ మోడీ, గర్జప్ప, హుసేనప్ప, రామంజినమ్మ పాల్గొన్నారు.

క్షణికావేశంతోనే ఘర్షణలు, హత్యలు..

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

- తుగ్గలి ఎస్సై కృష్ణమూరి



తుగ్గలి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): క్షణికావేశంలో ఘర్షణలు, హత్యలు చోటు చేసుకుని ఇరు కుటుంబాలు నష్టపోతున్నాయని ఎస్సై కృష్ణమూర్తి అన్నారు.

ప్రశ్న: ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నారా?

జవాబు: వారానికి ఒక గ్రామం చొప్పున గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. మహిళా చట్టాలను తెలియజేస్తున్నాం.

ప్రశ్న: దొంగతనాలు, నేరాలు అరికట్టేందుకు ఏ చర్యలు తీసుకున్నారు?

జవాబు: ప్రతి గ్రామంలోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. కొత్త వ్యక్తులు, అనుమానితులు గ్రామంలో సంచరిస్తే పోలీసులకు తెలియజేయాలని చెబుతున్నాం.

ప్రశ్న: ఫ్యాక్షన్ గ్రామాల్లో నిఘా ఏర్పాటు చేశారా?

జవాబు: ఫ్యాక్షన్, సమస్యాత్మక, అల్లర్లు జరిగే గ్రామాల్లో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేస్తాం. పల్లె నిద్ర నిర్వహిస్తున్నాము. కార్డెన్ సెర్చ్ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

ప్రశ్న: ట్రాఫిక్ నిబంధనలు ఎలా వివరిస్తున్నారు?

జవాబు: రోజూ ఉదయం, సాయంత్రం ప్రధాన రహదారుల్లో వాహనాల తనిఖీ చేస్తున్నాం. వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు వివరించి కౌన్సెలింగ్ ఇస్తున్నాం.

ప్రశ్న: సైబర్ నేరాలపై ప్రజలకు వివరిస్తున్నారా?

జవాబు: సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నాం. ఎవరైనా అజ్ఞాతవ్యక్తుల మాటలను నమ్మొద్దని, ఫోన్ చేసినా, మెసేజ్ చేసినా పోలీసులకు పిర్యాదు చేయాలని వివరిస్తున్నాము.

ప్రశ్న: అసాంఘిక కార్యకలాపాలపై తీసుకున్న చర్యలను వివరించండి:

జవాబు: అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహన కల్పిస్తున్నాము.

పంచాయతీ భవనం కబ్జా

- ఏళ్లుగా చోద్యం చూస్తున్న అధికారులు



బైచిగేరి గ్రామంలో కబ్జాకు గురైన పంచాయతీ భవనం ఇదే..

ఆదోని రూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బైచిగేరి గ్రామంలో బస్ షెల్టర్ కోసం నిర్మించిన భవనాన్ని పంచాయతీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కాగా ఓ వ్యక్తి 6 సంవత్సరాల క్రితం భవాన్ని కబ్జా చేసి ప్రైవేటు మీ సేవ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. అయితే ఇన్నేల్లు పట్టించుకోని అధికారలు ఇప్పుడు కండ్లు తెరిసి నోటీసులు ఇచ్చామని సెలవిస్తున్నారు.

రెండు రోజుల్లో ఖాళీ చేయిస్తాం

అది పంచాయతీ భవనం. అనుమతి లేకుండా ఓ వ్యక్తి మీ సేవా కేంద్రాన్ని నిర్వహిస్తున్నాడు. ఇప్పటికే నోటీసులు ఇచ్చాం. రెండు రోజుల్లో ఖాళీ చేయించి, భవనాన్ని స్వాధీనం చేసుకుంటాం. **- నాగరాజు, పంచాయతీ కార్యదర్శి**

కబ్జాకు కాకుండా చూస్తాం

మండలంలోని ప్రభుత్వ భవనాలు కబ్జా కాకుండా చూస్తాం. బైచిగేరిలో కబ్జాకు గురైన పంచాయతీ భవనాన్ని స్వాధీనం చేసుకుని, విచారణ చేసి, చర్యలు తీసుకుంటాం. **- నూర్జహాన్, డీఎల్‌పీవో.**

వైభవంగా మధ్వనవమి వేడుకలు



మధ్వాచార్యుల రథం ముందు పీఠాధిపతి, శ్రీమఠం అధికారులు

మంత్రాలయం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్రస్వామి మఠంలో మధ్వాచార్యుల స్వర్ణరథాన్ని ఊరేగించారు. గురువారం మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ఆధ్వర్యంలో మధ్వనవమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బంగారు రథాన్ని పలు పుష్పాలతో అలంకరించి మధ్వాచార్యుల విగ్రహాన్ని, చిత్రపటాన్ని బంగారు రథంపై ఏర్పాటు చేసి పీఠాధిపతులు మహామంగళహారతులు ఇచ్చారు. అనంతరం శ్రీమఠం ప్రాంగణం చుట్టూ ఊరేగించారు. కార్యక్రమంలో మఠం మేనేజర్ శ్రీపతాచార్, అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి, మఠం దివాన్ శ్రీనాథాచార్, విజయేంద్రాచార్, ద్వారపాలక అనంతస్వామి, ప్రకాషాచార్, గోరుకల్లు కృష్ణ, గిరిధరాచార్, ప్రహ్లాదాచార్, నరసింహ దేశాయ్, వ్యాసరాజాచార్, రాఘవేంద్రాచార్, రాజాఎస్ అప్రమేయాచార్, పద్మనాభాచార్ తదితరులు పాల్గొన్నారు.

రాఘవరాయుడికి స్వర్ణ కవచ సమర్పణ సేవ: రాఘవ్రేందస్వామి మూల బృందావనానికి బంగారు కవచం సమర్పణ సేవ చేశారు. రాఘవేంద్రస్వామి సజీవ సమాధి పొందిన గురువారం శుభదినాన్ని పురస్కరించుకొని మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ఆధ్వర్యంలో మఠం పండితులు బృందావనానికి సుప్రభాతం, నిర్మల విసర్జనం, క్షీరాభిషేకం, తులసి అర్చన, విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. బంగారు, వెండి, పట్టు వస్త్రాలు, బెంగళూరు నుంచి తెచ్చిన ప్రత్యేక పుష్పాలు, బంగారు కవచంతో చూడ ముచ్చటగా అలంకరించారు. మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం భక్తులు పోటెత్తారు. దీంతో మఠం ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది.

టీడీపీలో చేరిన వైసీపీ కుటుంబాలు



టీడీపీలో చేరిన వారితో రాఘవేంద్రరెడ్డి, రామకృష్ణారెడ్డి

మంత్రాలయం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం పట్టణానికి చెందిన దాదాపు 50 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరాయి. గురువారం మండలంలోని మాధవరం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి నివాసంలో మంత్రాలయం టౌన్ అధ్యక్షులు వరదరాజు, అశోక్ రెడ్డి, రఘు, డీసీ తిమ్మప్ప ఆధ్వర్యంలో 50 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఈ కార్యక్రమంలో శివ, రామవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.





తగ్గుతున్న పొద్దుతిరుగుడు సాగు

- నాలుగు మండలాల్లో 15 ఎకరాలకు మించని వైనం
- ఆసక్తి చూపని రైతన్నలు

గోనెగండ్ల, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పొద్దుతిరుగుడు పంట సాగు తగ్గిపోతోంది. ఈ సీజన్‌లో రైతులు ఆ పంట సాగుపై ఆసక్తి చూపడం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతన్నలు మిరప, ఉల్లి, పత్తి పంటల సాగుపై ఆసక్తి చూపుతున్నారు. నాలుగేళ్ల నుంచి పొద్దుతిరుగుడు పంట సాగు డివిజన్ పరిధిలో తగ్గిపోయింది. ఒకప్పుడు ఈ ప్రాంతంలో రబీ సీజన్‌లో పొద్దుతిరుగుడు పంటను రైతులు అధికంగా సాగు చేసేవారు. అయితే నాలుగైదేళ్లుగా రబీలో పొద్దుతిరుగుడు పంటపై మక్కువ చూపటం లేదు. గత నాలుగేళ్లుగా ఈ పరిస్థితి కొనసాగుతోంది. ఈ ఏడాది డివిజన్‌లోని గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు, మంత్రాలయం మండలంలో కొన్ని గ్రామాల్లో 10 నుంచి 15 ఎకరాల్లోపే సాగు చేసినట్లు తెలుస్తోంది. కొన్నేళ్లుగా పంట దిగుబడి తగ్గిపోవడం, నెక్రోసిస్ అనే వైరస్ వల్ల, ఎక్కువగా వ్యాధులు సోకడం వల్ల గింజ నాణ్యత పడిపోయి నట్ట గింజలు రావడంతో పండిన పంటకు గిట్టుబాటు కావడం లేదు. ఫలితంగా పంట సాగు తగ్గిపోతోందని తెలుస్తోంది. ఎకరానికి పెట్టుబడి రూ. 30 వేల నుంచి రూ.40 వేల వరకు వస్తుంది. ఎకరానికి 4 నుంచి 6 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తుంది. పండిన పంటకు క్వింటం రూ. 3500 నుంచి రూ. 4వేల వరకు పలికేది. మొత్తం రూ. 24వేలు వచ్చేది. పెట్టుబడి కూడా చేతికి అందేది కాదు. దీంతో రైతులు ఆ పంటను సాగు చేయడం మానుకున్నారు.



గంజహళ్లి గ్రామ సమీపంలో సాగు చేసిన పొద్దుతిరుగుడు పంట

శ్మశాన స్థలాన్ని పరిశీలించిన తహసీల్దార్

మంత్రాలయం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని చెట్నహల్లి గ్రామంలో శ్మశాన స్థలాన్ని తహసీల్దార్ ఎస్.రవి పరిశీలించారు. గురువారం గ్రామంలోని దళిత, బీసీ వర్గాల మధ్య శ్మశాన స్థలం వివాదం నెలకొనడంతో మంత్రాలయం ఎస్ఐ శివాంజల్, పోలీసుల ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. 113 సర్వేలోని పాత శ్మశానంలో దళితులకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని, అక్కడే బీసీ, ఎస్సీ కులాలు ఆ శ్మశానంలో అంత్యక్రియలు చేసుకుంటున్నాయని తహసీల్దార్ తెలిపారు. భూమి గట్టిగా ఉండటం, వల్ల రెండు అడుగుల మేర గుంత తీసి శవాలను పాతి పెట్టడంతో, కుక్కలు, పందులు మృతదేహాలను పీకి దళితుల ఇళ్ల ముందు పారేస్తుండటంతో దళిత కాలనీలు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తహసీల్దార్ అన్నారు. పాత శ్మశనాన్ని రద్దు చేయాలని దళితులు కోరుతున్నారని తెలిపారు. అక్కడే ఉన్న బీసీ కులాలు వారు మాట్లాడుతూ తరతరాల నుంచి సర్వే 113లోనే అంత్యక్రియలు చేస్తున్నామని అన్నారు. కొత్త, పాత శ్మశానవాటికలను పరిశీలించి త్వరలో పరిష్కారం చూపుతామని ఘర్షణ పడకుండా ప్రశాంతంగా ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ అశోక్, వీఆర్వో భీముడు, గ్రామ సర్వేయర్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి: చెట్నహల్లి గ్రామంలో దళితుల ఇళ్ల మధ్య శ్మశానం రద్దు చేసే విషయంలో దళితులపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలని జైభీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చిక్కిం జానయ్య డిమాండ్ చేశారు. గురువారం మంత్రాలయం పోలీస్ స్టేషన్ ముందు చెట్నహల్లి గ్రామస్థులతో పాటు జైభీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు బైఠాయించారు. సమస్యను పరిష్కరించే వరకు ధర్నాను విరమించేది లేదని అన్నారు. కార్యక్రమంలో జైభీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గర్జి హనుమన్న, నరసింహులు, ఏసన్న, యోహాన్, దానియేలు, రాజు, శాంతిరాజు, దేవేంద్ర, తిక్కయ్య, రవికుమార్, నరసన్న, మారెప్ప, బాబు, వినోద్‌లు పాల్గొన్నారు.



శ్మశాన స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్, సర్వేయర్

ఫిషరీస్ బిజినెస్ హబ్ ఏర్పాటుకు కృషి: ఎమ్మెల్యే బీవీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

గోనెగండ్ల, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): గాజులదిన్నె ప్రాజెక్టులో ఫిషరీస్ బిజినెస్ హబ్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. గురువారం గాజులదిన్నె ప్రాజెక్టులో అవగాహన సమావేశం నిర్వహించారు. మత్స్యశాఖ డీడీ శ్యామల, జీడీపీ డీఈ విజయ్‌కుమార్ హాజరయ్యారు. అంతకు ముందు బోటులో నాయకులు, అధికారులు గాజులదిన్నె ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ గాజులదిన్నె ప్రాజెక్టు మత్స్య క్షేత్రంలో 350 మంది మత్స్యకారులు ఉన్నారన్నారు. మత్స్యకార్మికులు కష్టపడి మత్స్య సంపదను మరింత పెంచాలన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడే ఫిషరిష్ బిజినెస్ హబ్ ఏర్పాటు చేస్తే కార్మికులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మత్స్యకార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు గాను తన వంతు సహకారం అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ కుమారస్వామి, ఎంపీడీవో మణిమంజరి, మత్స్యకారసంఘం గౌరవ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ హనుమంతు, మత్స్యకార సంఘం అధ్యక్షుడు రంగస్వామినాయుడు, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నవోదయలో రేపు ప్రవేశ పరీక్ష

ఎమ్మిగనూరు రూరల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని బనవాసి జవహర్ నవోదయ విద్యాలయంలో 9, 11వ తరగతుల్లో చేరడానికి శనివారం ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు విద్యాలయం ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ 9వ తరగతి ప్రవేశ పరీక్షలను ఎమ్మిగనూరు పట్టణం లోని బాలికల ఉన్నత పాఠశాలలో ఉదయం 11.15 గంటల నుచి 1.45 గంటల వరకు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. అలాగే 11వ తరగతి ప్రవేశ పరీక్షలను పట్టణంలోని జూనియర్ కళాశాలలో ఉన్న బాలుర ఉన్నత పాఠశాల, వీవర్స్ కాలనీలోని జడ్పీ ఉన్నత పాఠశాల, ఎస్ఎ న్ఎస్ జడ్పీ ఉన్నత పాఠశాల, బనవాసిలోని ఏపీఆర్‌జేసీ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తామని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు అడ్మిట్ కార్డును ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. అడ్మిట్ కార్డులో ఫొటో సరిగాలేకపోతే ఆధార్ కార్డును తీసుకురావాల్సి ఉంటుం దన్నారు.

విద్యార్థులు వలస వెళ్లకుండా చూడాలి

ఎమ్మిగనూరు టౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులతో పాటు విద్యార్థులు వలస వెళ్లకుండా పాఠశాలకు వచ్చేలా చూడాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి భగత్ రవి, జిల్లా అధ్యక్షులు రంగప్ప అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ ప్రభుత్వం వలస ప్రాంతాల్లో సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చేసి వారికి ప్రత్యేకంగా విద్యను అందించే ప్రణాళిక చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ కమిషనర్ పాఠశాలలకు వచ్చి ఎక్కువ రోజులు పాఠశాలలకు రాని విద్యార్థులను తొలగించడం దుర్మార్గపు చర్య అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సింది పోయి వారు లేరని పేరులు తొలగించడం సబబు కాదన్నారు.

ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లలో మౌలిక వసతులేవీ?

ఎమ్మిగనూరు టౌన్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లలో మౌలిక వసతులు కల్పించడం లేదని పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, బీసీ, ఎస్సీ, మైనార్టీ విద్యార్థి సంఘాల నాయకులు శేఖర్, మహేంద్రబాబు, ఉదయ్ అన్నారు. గురువారం వారు సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్‌లో ఉన్నటువంటి ప్రైవేట్ నర్సింగ్‌హోమ్‌లో గర్భిణుల నుంచి పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నా వైద్య శాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. కనీసం ర్యాంప్ వసతి కూడా లేదని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు శివారెడ్డి, శంకర్, వీర, యశ్వంత్‌లు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఉచిత వైద్యశిబిరం

గోనెగండ్ల, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): గోనెగండ్లలోని పోలీస్‌స్టేషన్‌లో గురువారం మెడికొవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పోలీసులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. వారి రిపోర్టులను వైద్యులు ఇమ్రాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ గంగాధర్ మాట్లాడుతూ ఎస్పీ, డీఎస్పీ వారి ఆదేశాల మేరకు స్టేషన్‌లో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారని, స్టేషన్‌లోని సిబ్బంది ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్ శ్రీరాములు, యూసఫ్, సిబ్బంది అందరు వైద్యపరీక్షలు చేయించుకున్నారన్నారు..

విధులకు సకాలంలో హాజరు కావాలి

గోనెగండ్ల, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): సచివాలయ ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరై ప్రజలకు సేవలు అందించాలని కర్నూలు జడ్పీ సీఈవో నాసరరెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం గోనెగండ్ల ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. మండలంలోని సమస్యలను ఎంపీడీవో మణిమంజరిని అడిగి తెలుసుకున్నారు. మండలంలో బాలాధార్ సేవా కేంద్రాలు ఎలా పని చేస్తున్నాయి.. రోజుకు ఎన్ని బాలాధార్‌లు తీస్తున్నారు.. సచివాలయ కేంద్రాల్లో ఇన్‌కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్లు సకాలంలో ప్రజలకు అందజేస్తున్నారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పింఛన్ల ఏరివేతకు నోటీసులు జారీ

మంత్రాలయం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): అనర్హుల పింఛన్లు తొలగించేందుకు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ కోసం పింఛన్‌దారులకు నోటీసులు జారీ చేసినట్లు ఎంపీడీఓ శోభారాణి తెలిపారు. గురవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో 72 మంది చెవుడు సర్టిఫికెట్లతో పింఛన్ పొందుతున్న వారు ఈ నెల 10, 11 తేదీల్లో ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో హాజరు కావాలని తెలిపారు. తమ వద్ద ఉన్న ఆధార్‌కార్డు, బియ్యం కార్డు, సదరన్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు.

లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు ఇవ్వాలి

ఎమ్మిగనూరు రూరల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు పట్టణంలోని మైనార్టీ కాలనీలో ఉన్న టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న డిమాండ్ చేశారు. గురువారం మైనార్టీ కాలనీలో ఉన్న టిడ్కో గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేయకపోవడంతో టిడ్కో గృహాలు శిథిలావస్థకు చేరాయన్నారు. 2014లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన గృహాలను కూటమి ప్రభుత్వం వచ్చి ఏడు నెలలైనప్పటికీ ఎందుకు లబ్ధిదారులకు ఇవ్వడం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి స్పందించి లబ్ధిదారులకు టిడ్కో గృహాలను ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో దాదావలి, విజయేంద్ర, మల్లికార్జునగౌడు, వీరేష్, సుంకన్న, నరసింహులు పాల్గొన్నారు.



టిడ్కో ఇళ్ల వద్ద సీపీఐ నాయకుల నిరసన

పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన ఎస్పీ

ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): ఎస్పీ విక్రాంత్ పాటిల్ గురువారం ఎమ్మిగనూరు పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్లను తనిఖీ చేశారు. జిల్లాలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్పీ విక్రాంత్ పాటిల్ సాధారణ తనిఖీల్లో భాగంగా ఎమ్మిగనూరు పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్లను వచ్చారు. రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్రబాబు, పట్టణ సీఐ శ్రీనివాసులు, రూరల్ సీఐ బీవీ మధుసూదన్‌రావు, పట్టణ, రూరల్ ఎస్ఐలు డాక్టర్ నాయక్, కె.శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గోనెగండ్ల: గోనెగండ్లలోని పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ విక్రాంత్ పాటిల్ గురువారం సాయంత్రం తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించారు. మండలంలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి. అందులో ఎన్ని సమస్యాత్మక గ్రామాలు ఉన్నాయి.. మండలంలో లాఅండ్ ఆర్డర్ అందుపులో ఉందా అని సీఐ గంగాధర్‌ను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని ఎన్ని గ్రామాలలో పోలీస్ పికెట్ ఉందని అడిగారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన మండల ప్రజలతో ఆయన మాట్లాడారు. ఇక్కడ ఏ పంటలు అధికంగా సాగు చేస్తారు.. గ్రామాలలో పరిస్థితి ఏమిటని అడిగారు.



ఎమ్మిగనూరు రూరల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న ఎస్పీ

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

కౌతాళం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మండలంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎంపీపీ అమరేశ అన్నారు. కౌతాళం ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఎంపీపీ అమరేశ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలోని ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ అమరేశ మాట్లాడుతూ చాలా గ్రామాల్లో తాగునీటి సమస్య ఉందని, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. హల్వి, కౌతాళం ఎస్ఎస్ ట్యాంకులకు మోటార్ల కోసం ప్రభుత్వానికి నివేదికలను పంపామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగమల్లయ్య తెలుపారు. మండలంలో దెబ్బతిన్న రోడ్లకు ప్యాచ్ వర్క్‌లను ప్రారంభిస్తామని ఆర్అండ్‌బీ ఏఈ సాయి సురేష్ తెలిపారు. మండలంలో వలసల నివారణకు ప్రభుత్వం మండలంలోని మేళిగనూరు వద్ద వరద కాలువను నిర్మించాలని రైతు సంఘం నాయకులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్బరాజు, వైస్ ఎంపీపీలు లిఖిత రెడ్డి, బుజ్జిస్వామి, మండల కోఆప్షన్ మెంబరు మాబు సాబ్ పాల్గొన్నారు.

వారు వైసీపీకి సంబంధం లేదు

మంత్రాలయం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం పట్టణానికి చెందిన 50 కుటుంబాలు టీడీపీలో చేరారన్న వార్త నిజం కాదని, టీడీపీలో చేరిన వారికి వైసీపీకి ఎలాంటి సంబంధం లేదని మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్పష్టం చేశారు. గురువారం రాయలదర్శిని సమావేశ మందిరంలో విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు మంత్రాలయం నుంచి వైసీపీ కార్యకర్తలు ఒక్కరూ కూడా టీడీపీలో చేరలేదని అన్నారు. సాధారణ వ్యక్తులు, ఉపాధి కూలీలకు పార్టీ కండువా వేసి టీడీపీలో చేరినట్లు ప్రకటించడం సిగ్గు చేటన్నారు. రాంపురంరెడ్డి సోదరుల ఆధ్వర్యంలో వైసీపీ బలంగా ఉందని, బలోపేతం అవుతుందే గానీ వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరే ప్రసక్తే లేదన్నారు. సమావేశంలో వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు మల్లికార్జున, జనార్దన్ రెడ్డి, శివకుమార్‌లు పాల్గొన్నారు.

దేవరలో టీడీపీ నాయకులు

మంత్రాలయం, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సూగూరు గ్రామంలో నిర్వహించిన మారెమ్మ, దేవమ్మల గ్రామ దేవర ఉత్సవాల్లో టీడీపీ నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి ఎల్లారెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి సోదరుడు, సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, వేర్వేరు సమయాల్లో దేవర ఉత్సవాల్లో పాల్గొని మారెమ్మ, దేవమ్మ దేవతలను దర్శించుకున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు జరగాలి

కోసిగి, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు జరిగేలా వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు గర్భిణులకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి డా.రఘు అన్నారు. గురువారం కోసిగి ప్రభుత్వ వైద్యశాలలో మెడికల్ ఆఫీసర్ డా.మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డా.రజిత, వైద్యసిబ్బంది పూర్ణిమ, శంకరమ్మ, ఖలీల్, గర్భిణులు, బాలింతలు ఆశాలు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యే కీలకం

కోసిగి, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశలో ఇంటర్ విద్యే కీలకమనిఎస్ఐ పి.చంద్రమోహన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి అన్నారు. గురువారం కోసిగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫేర్‌వెల్ కార్యక్రమం నిర్వహించారు. అధ్యాపకులు ఉదయ్ భార్గవ్, సాంబశివుడు, ఈరన్న, వెంకటేశప్ప, రాణ ప్రతాప్ మద్దిలేటి, అనంతమ్మ, జ్యోతి, విజయమ్మ, రంగమ్మ, నాగేంద్ర, ఉన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం

నందవరం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలను అరికట్టే బాధ్యత ప్రతి ఒక్కరిదని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు అన్నారు. గురువారం మండలంలోని నాగలదిన్నె గ్రామంలో ఏర్పాటు చేసిన సంచార వైద్య చికిత్స కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, పేదరికం, నిరాక్షరాస్యత, మేనరికం వల్ల చిన్న తనంలోనే పిల్లలకుకు పెళ్లిళ్ల అవుతున్నాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీలేఖ, ఆరోగ్య అధికారి మోబినా, కార్యకర్త సరస్వతమ్మ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు ఐడీ నెంబర్లు : ఏడీఏ

గోనెగండ్ల, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): ప్రతి రైతుకు ప్రభుత్వం ఐడీ నెంబర్ కేటాయిస్తుందని ఎమ్మిగనూరు ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ ఐడీ నెంబర్ కేటాయింపు పద్ధతిని గోనెగండ్లలో ప్రారంభించామని చెప్పారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వ పథకాలు, సబ్సిడీ రుణాలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలు పొందడానికి వీలుంటుందని తెలిపారు. ఈ ఐడీ నెంబరు నుంచి ప్రయోజనాలు నేరుగా రైతులకు చేరుతాయని చెప్పారు. ఈ ఐడీ నెంబర్ కోసం రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని కోరారు. నాయకులు అంజి, కార్తిక్ నాయుడు, గిరి, శీను ఉన్నారు.

ఆ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

ఎమ్మిగనూరు రూరల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): ప్రాక్టికల్స్ పేరుతో విద్యార్థుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు విష్ణు, ఖాదర్ డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో డీటీ వీరేంద్రగౌడును కలిసి వినతి పత్రం అందజేశారు.

జిలిటెన్‌స్టిక్స్ పేలి వ్యక్తికి తీవ్ర గాయాలు

పెద్దకడుబూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని మేకడోన గ్రామంలో గురువారం ఉదయం జిలిటెన్‌స్టిక్స్, డిటోనేటర్ పేలి ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాల మేరకు.. గ్రామంలో ఓ ప్రైవేటు వ్యక్తి గ్రామ సమీపంలో ప్లాట్ల కోసం భూమిని కొనుగోలు చేశాడు. ఆ భూమిలో పెద్ద పెద్ద బండరాళ్ల ఉండడంతో వాటిని పగులగొట్టేందుకు ఎలాంటి అనుమతులు లేకుండా జిలిటెన్ స్టిక్స్, డిటోనేటర్లను వినియోగించాడు. కొన్ని జిలిటెన్ స్టిక్స్, డిటోనేటర్లను దిబ్బలో పూడ్చి పెట్టాడు. ప్లాట్ల కోసం కొనుగోలు చేసిన స్థలంలో కూలీలు చెత్త, చెదారాన్ని తీసుకెళ్లి దిబ్బలో వేసి తగులబెట్టారు. దీంతో ఒక్కసారిగా జిలిటెన్‌స్టిక్స్ పేలిపోయాయి. భారీ శబ్దం రావడంతో గ్రామంలోని ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఏమి జరిగిందోనని గ్రామంలోని ప్రజలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కాగా పొలంలో పనిచేస్తున్న ఇబ్రహీంకు తీవ్ర గాయాలు కావడంతో ఆదోనిలోని ఓప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. దీనిపై పెద్దకడుబూరు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

బైక్‌పై నుంచి పడి నలుగురికి గాయాలు

కోసిగి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): కోసిగిలోని సజ్జలగుడ్డం రోడ్డులో ఉన్న ఇండియన్ గ్యాస్ గోడౌన్ వద్ద బైక్ అదుపు తప్పి కింద పడడంతో నలుగురు కర్నాటక వ్యక్తులు గాయాలయ్యాయి. కర్ణాటక రాష్ట్రం హోస్పేట్‌కు చెందిన వెంకటేశ్, పల్లవి దంపతులు తమ పిల్లలు యశ్వంత్, అరణ్యతో కలిసి సజ్జలగుడ్డం గ్రామ దేవర వేడుకల్లో పాల్గొని గురువారం తమ సొంతూరుకి బైక్‌పై బయలుదేరారు. కోసిగి సమీపంలోని ఇండియన్ గ్యాస్ గోడౌను వద్ద కుక్కలు అడ్డు రావడంతో బైక్ అదుపు తప్పి నలుగురు కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో వెంకటేశ్‌కు తీవ్ర గాయాలు, భార్య పల్లవి, పిల్లలు యశ్వంత్, అరణ్యలకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని స్థానిక కోసిగి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వెంకటేశ్‌కు మెరుగైన వైద్యం కోసం ఆదోని ఆసుపత్రికి తరలించారు.